ప్రజాశక్తి
గురువారం 7 మార్చి 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్
కృష్ణా

అటు సొబగులు... ఇటు మొండిగోడలు

- రూ.12 కోట్లతో కలెక్టరేట్ ఆధునికీకరణ
- రూ.3 కోట్లతో డిఆర్‌డిఎ మందిర నిర్మాణం
- ఐదేళ్లుగా ముందుకు సాగని సిసిఎస్, ఆర్‌డిఒ కార్యాలయాల పనులు
- కొన్ని అద్దె భవనాల నుండే కార్యకలాపాలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఆధునీకరణ పనులు, డిఆర్‌డిఎ శిక్షణ, సమావేశాల నిర్వహణకు నూతన భవనాల నిర్మాణ పనులతో మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయం కొత్త సొబగులను సంతరించుకుంటోంది. మరోవైపు కొన్ని కార్యాలయాల భవనాల నిర్మాణం ఐదేళ్ళుగా నిలిచిపోయి మొండిగోడలకే పరిమితయ్యాయి. మరికొన్ని శిధిలావస్థకు చేరాయి. దీంతో కొన్ని జిల్లా కార్యాలయాలు కళావిహీనంగా తయారయ్యాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా సొంత భవనాలు లేక మరికొన్ని శాఖల కార్యాలయాలు అద్దె భవనాల్లో నిర్వహించాల్సి వస్తోంది.

కృష్ణాజిల్లా కలెక్టరేట్ ప్రాంగణం గత కొద్ది రోజుల వరకు చిట్టడవిలా పెరిగిన పొదలతో పాములకు నిలయంగా ఉండేది. సాయంత్రం ఆరు గంటలు దాటితే ప్రాగణంలోని జిల్లా కార్యాలయాలకు వెళ్లాలన్నా బిక్కుబిక్కు మంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చొరవతో కలెక్టరేట్ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు ప్రారంభమయ్యాయి. చిట్టడవిని తలపించేలా తయారైన కలెక్టరేట్ ప్రాంగణంలో జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేశారు. ప్రాంగణంలో ఎక్కడా నీరు నిల్వ లేకుండా మెరక చేశారు. విద్యుత్ లైట్ల సంఖ్య గతం కంటే పెంచారు. రాత్రి సమయంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విద్యుద్దీపాల వెలుగులు జిగేల్ మంటున్నాయి. ప్రాంగణం చుట్టూ ప్రహరీ, డ్రైన్ల (మిగతా 6లో)

సదస్సులో మాట్లాడుతున్న రిటైర్డ్ ఇండియన్ బ్యాంకు మేనేజర్ ఉషారాణి

హక్కుల కోసం మహిళలు ఉద్యమించాలి

రిటైర్డ్ ఇండియన్ బ్యాంకు మేనేజర్ ఉషారాణి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

సమాజంలో మహిళల పట్ల కొనసాగుతున్న వివక్షను అధిగమించాలంటే మహిళలు ఎంతో చైతన్యవంతంగా తమ హక్కుల కోసం ఉద్యమించాలని రిటైర్డ్ ఇండియన్ బ్యాంకు మేనేజర్ ఉషారాణి అన్నారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడ ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్, ఎం.బి.విజ్ఞాన కేంద్రం, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ మిడ్‌టౌన్, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ దివాస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు రాజ్యాంగంలో ఉన్న అన్ని హక్కులను సాధించుకోవాలని అన్నారు. 33 శాతం రిజ్వర్వేషన్ల కోసం పోరాడాలన్నారు. ప్రసూతి సెలవులు, సమాన వేతనాలు ప్రభుత్వం ఏడాదికేడాది బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గిస్తూ వస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్‌పరం కావడం వల్ల మహిళలకు వచ్చే సమాన వేతనాలు అమలు కావడంలేదన్నారు. దాదాపు 92 శాతం మహిళలు పది వేలలోపు జీతానికి పని చేస్తున్నారని తెలిపారు. ఎంబివికె నిర్వాహకురాలు కె.స్వరూపరాణి మాట్లాడుతూ ఏ దేశంలో అయినా సమాజాభివృద్ధి గమనం మహిళల అభివృద్ధితో ముడిపడి ఉంటుందన్నారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు విద్యా, ఉద్యోగాల్లో (మిగతా 6లో)

గన్నవరంలో గిడ్డంగులను ప్రారంభిస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి

రైతుల సౌకర్యార్థం గిడ్డంగుల అభివృద్ధి

మంత్రి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-గన్నవరం

రైతుల సౌకర్యార్థం కోట్లాది రూపాయలతో రాష్ట్రంలో గిడ్డంగులను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, వ్యవసాయ, మార్కెటింగ్ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గన్నవరం మార్కెట్ యార్డు స్థలంలో రూ.11.88 కోట్లతో ఏర్పాటు చేసిన పది వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములతో పాటు 60 టన్నుల కెపాసిటీ గల లారీ వేబ్రిడ్జి, కార్యాలయంను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ 8,58,230 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల సొంత గోదాములతో పాటు మరో 8 లక్షల టన్నుల ప్రైవేటు గోదాములతో మొత్తం 16 లక్షల పైచిలుకు నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇంకా 24,630 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగుల నిర్మాణం తుదిదశలో ఉందని, మరో నెల రోజుల్లో పూర్తి కానున్నాయని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ కరీముల్లా షేక్ అమీన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో దాదాపు 21 కోట్లతో పాత గోదాములను ఆధునీకరించామన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఓంకార్‌రెడ్డి మాట్లాడుతూ నూతన హంగులతో నిర్మించిన గోదాములో నిల్వ చేసుకునే పంట ఉత్పత్తులకు సంస్థ ద్వారా జారీ చేయబడే నిల్వ రశీదుతో బ్యాంకుల నుండి రుణం పొందే అవకాశం ఉందన్నారు. దీని మూలంగా రైతు తన పంటను అధిక ధరకు అమ్ముకోడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. అంతేకాకుండా రైతులకు నిల్వ ఛార్జీల్లో 25 శాతం రిబేటు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యదర్శి బాబు.ఎ, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్, ఏఎంసీ చైర్మన్ తోట కరుణ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగానికి పెట్టుబడి రాయితీ

కృష్ణాజిల్లాలో చెక్కును అందజేస్తున్న కలెక్టర్ రాజాబాబు

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో పంపిణీ చేసిన కలెక్టర్లు రాజాబాబు, డిల్లీరావు

వార్త 3లో

ఎన్‌టిఆర్ జిల్లాలో చెక్కును అందజేస్తున్న కలెక్టర్ డిల్లీరావు

నీటితో వ్యాపారం సిగ్గుచేటు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ

కృష్ణానది తీరాన విజయవాడలో మంచినీటితో వ్యాపారం చేయడం సిగ్గుచేటని, నీటి మీటర్ల ఏర్పాటుపై బిజెపి, టిడిపి, వైసిపిలది ఒకటే దారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మధురానగర్ పసుపుతోట, గవర్నర్‌పేట ప్రాంతాల్లో బాబూరావు నేతృత్వంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు బుధవారం పాదయాత్ర నిర్వహిస్తూ, ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. మధురానగర్ రైల్వే స్టేషన్ వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. మధురానగర్ పసుపుతోటలో సిపిఎం ఆందోళనలతో తొలగించి, ఇళ్లల్లోనే ఉంచిన నీటి మీటర్లపై స్థానికులతో మాట్లాడారు. గవర్నర్‌పేటలోని మోటార్



మధురానగర్‌లో తొలగించిన నీటి మీటర్లను చూపుతున్న బాబూరావు

మెకానిక్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ మంచి నీటితో మోడీ, జగన్ ప్రభుత్వాలు వ్యాపారం చేస్తున్నాయని మండిపడ్డారు. అమత్ పథకం పేరుతో విజయవాడలో నీటి మీటర్ల (మిగతా 6లో)

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - కంచికచర్ల : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అలజడులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు మంగళవారం కంచికచర్లలో కవాతు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా సిపి కొంతిరాణా టాటా ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ జోన్ డిసిపి కె.శ్రీనివాసులు సూచనల మేరకు నందిగామ ఏసిపి రవికిరణ్, నందిగామ రూరల్ సిఐ కె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కంచికచర్ల పట్టణంలో పారా మిలటరీ దళాలు, రూరల్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో ఒసి క్లబ్ నుంచి చెవిటి కల్లు సెంటర్ మీదగా అరుంధతి కాలనీ పెద్ద బజార్ జుజ్జూర్ రోడ్ వసంత కాలనీ మోడల్ కాలనీ తదితర ప్రాంతాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సిపి కాంతిరాణా టాటా ఆదేశాల మేరకు ఏసిపి రవి కిరణ్ సారథ్యంలో రూరల్ పరిధిలోని కంచికచర్ల వీరులపాడు చందర్లపాడు స్టేషన్‌లో సిబ్బందితో పాటు పారామిలటరీ దళాలతో పోలీస్ కవాతు కంచికచర్లలో కవాతు నిర్వహించామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించామని, గత ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అలజడులు సృష్టించే వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించామన్నారు. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా వారికి పోలీస్ అండగా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సిఐ తెలిపారు. ఎన్నికలు సమయంలో ఎవరైనా అలజడులు, ఘర్షణలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం ఎస్సై 2 హైమావతి వీరులపాడు ఎస్సై మహాలక్ష్మణుడు చందర్లపాడు ఎస్ఐ ధర్మరాజు సిబ్బంది పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు, రూరల్ డి.ఎస్.పి.కె శ్రీనివాసరావు, నందిగామ ఏసిపి డాక్టర్ రవి కిరణ్ సారథ్యంలో, జగ్గయ్యపేట సిఐ ఎం.జానకిరామ్ పర్యవేక్షణలో రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని చిల్లకల్లు, షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో సమస్యాత్మక ప్రాంతాల్లో సాయుధ బలగాలు మరియు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, వి.సతీష్, కె.పద్మారావు పోలీసు సిబ్బందితో ఎలక్షన్‌లో స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకునేందుకు ప్రజలలో ధైర్యాన్ని నింపే ఉద్దేశ్యంతో పోలీసు కవాతు ప్రధాన వీధులలో నిర్వహించారు.

జగ్గయ్యపేటలో పోలీసుల కవాతు

మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

మాట్లాడుతున్న శ్రావణి

ప్రజాశక్తి - తిరువూరు : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), సిఐటి యు ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు ఎం.లక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ మధు కీర్తి, పెనుబల్లి శ్రావణి, మాట్లాడుతూ వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు సకల రంగాల్లో స్త్రీలు ఉన్నత స్థాయిలో విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. సమాజంలో మహిళలు సగభాగంగా ఉన్నారని, వారికి సరైన అవకాశాలు ఇస్తే మహిళలు మరింత అభి వృద్ధి సాధించడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. స్త్రీల సమాన భాగస్వామ్యంతోనే దేశం అభివృద్ధి పురోగమిస్తుందని, చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం నేటికీ లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు మరీదు పద్మ, ఐద్వా నాయకులు రవికుమారి, మరియమ్మ, సిఐటియు నాయకులు నాగమణి, సుజాత, వెంకటేశ్వరమ్మ, నిర్మల, షాజహాన్, లక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరావు, ఆకుల రవి, మహిళలు పాల్గొన్నారు.

'కొలికపూడి' పర్యటన

ప్రజాశక్తి-గంపలగూడెం: తిరువూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సాయంత్రంలో లింగాల గ్రామం పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ టిడిపి వస్తే రాజధానితో పాటు రహదారులు, రహదారుల వంటి మౌలిక వసతులు కల్పన చేపడతామని, విద్య వైద్యం సంక్షేమం రెండు కళ్ళుగా చూస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీర రెడ్డి, సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు మానుకొండ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాంసం విక్రయం ఆపాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాల గ్రామంలో ప్రతి మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని రోడ్డు కిరువైపులా పందులను కోసి పంది మాంసాన్ని విక్రయిస్తున్నారు. దీని వల్ల మహాశివరాత్రి రోజున శ్రీ భవానీ ముక్తేశ్వరస్వామి, శ్రీ కోటి లింగ హరిహర మహాక్షేత్రానికి జాగరనకు వస్తున్న వేలాది మంది భక్తులకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఇదే కాకుండా రోడ్డు కిరువైపులా పంది మాంసం విక్రయించడంతో జనాల రాకపోకలకు అంతరాయం కలగటమే కాకుండా, స్నానం ఆచరించుకొని తిరిగి బయలు దేరిన భక్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. ఈ విషయమై జగ్గయ్యపేట మండల తహశీల్దార్, సర్కిల్ ఇన్స్పెక్టర్, ముక్త్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి, చిల్లకల్లు ఎస్ఐలకు పందిమాంసం విక్రయాలను మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం నిలిపి వేయాలని కళ్యాణపు సూర్యప్రకాశరావు, సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు, తురకా రాంబాబు వినతి పత్రం అందజేశారు.

ఏకాగ్రతతో చదవాలి

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులకు పదో తరగతి అత్యంత కీలకమైందని, పబ్లిక్ పరీక్షలకు కొద్ది సమయంలో ఎటువంటి ఒత్తిడికి గురిగాకుండా ఏకాగ్రతతో చదవాలని ఎంఇఒ ఎ.శ్యామ్ సుందర్ సూచించారు. తిరువూరు మండలం, గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పదో తరగతి అనంతరం చదువు కొనసాగించి ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. పరీక్షలకు సంబంధించి విలువైన సూచనలు చేశారు.

నేడు వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రికి శంకుస్థాపన గురువారం చేస్తున్నట్లు నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్‌లు తెలిపారు. బుధవారం నందిగామ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన ఏర్పాట్లను ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ పరిశీలించారు. సభ వేదిక ఏర్పాటు.. శిలాఫలకాల ఆవిష్కరణ.. కార్యక్రమానికి విచ్చేసే పట్టణ ప్రజలకు, ముఖ్య అతిథులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు నిర్వహించాలని మున్సిపల్ అధికారులకు ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ సూచించారు.

కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా బొమ్మిశెట్టి

ప్రజాశక్తి - కంచికచర్ల : ఆంధ్రప్రదేశ్ కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సీనియర్ వైసిపి నాయకుడు బొమ్మిశెట్టి భాస్కరరావును పట్టణ వైసిపి అధ్యక్షుడు, కంచికచర్ల ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. వీరులపాడు మండలం నరసింహారావుపాలెం గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి భాస్కరరావు బుధవారం తాడేపల్లిలోని కాపు కార్పొరేషన్ కార్యాలయంలో డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి, బొమ్మిశెట్టి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. బొమ్మిశెట్టి భాస్కరరావు 1981నుండి 3 సార్లు గ్రామ సర్పంచ్‌గా, కంచికచర్ల మార్కెట్ యార్డు చైర్మన్‌గా సేవలందించారు. బొమ్మిశెట్టి సతీమణి దుర్గాదేవి ప్రస్తుతం నరసింహారావుపాలెం గ్రామ సర్పంచ్ గా ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం గల బొమ్మిశెట్టి భాస్కరరావును కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సిఫార్సు చేశారు. ప్రభుత్వం బొమ్మిశెట్టి భాస్కరరావు ను డైరెక్టర్ గా నిర్మించడంతో బుధవారం ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వేమా సురేష్ బాబు, వీరులపాడు జడ్పీటీసీ అమర్లపూడి కీర్తి సౌజన్య, నరశింహారావుపాలెం మాజీ సర్పంచ్ పోలేపల్లి వెంకటేశ్వరరావు, విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామ వైసిపి నాయకులు తుపాకుల అప్పారావు తదితరులు పూల మాలలు, శాలువాలతో సత్కరించారు.

కిట్లు అందజేస్తున్న దృశ్యం

హస్తకళల కార్మికులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : హస్తకళల డెవలప్‌మెంట్ కమీషనర్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో హస్తకళా కార్మికులకు చేతి పనిముట్లను పంపిణీ చేశారు. కొండపల్లి మున్సిపాలిటీలోని కొండపల్లి టాయ్స్ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రమోషన్ అధికారి సువర్ణ బొమ్మలు చెక్కే హస్తకళా కార్మికులకు పనిముట్లను అందజేశారు. 147 లబ్ధిదారులకు పనిముట్లు అందజేసి, వీటి ద్వారా మెరుగైన పనితీరుతో బొమ్మల తయారీకి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాశరావు, విక్రమ్ రజక్, ఎన్.యేసుబాబు, బి.నాగబాబు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల అధ్యక్షురాలు వినికొండ రంగరాణి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారం స్థానిక సిద్ధార్థ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు వివక్షతకు గురవుతున్నారని దేశంలో సమాన హక్కులు కోసం పోరాడుతున్నామని మహిళా హక్కులకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సమాజంల్లో అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు డిబేట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న మహాలక్ష్మి విజేతగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల కార్యదర్శి నరెడ్ల ధనలక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రంగరాణి

విద్యుత్ దీపాలు మరమ్మతు చేయాలి: సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ చిట్టి నగర్ జంక్షన్ నుండి పెజ్జొనిపేటకు వెళ్ళు ఎర్రకట్ట రైల్వే బ్రిడ్జి పై వీధిలైటన్లను తక్షణమే బాగు చేయించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... చిట్టినగర్ జంక్షన్ నుంచి పెజ్జోన్‌పేటకు వెళ్లే ఎర్రకట్ట రైల్వే బ్రిడ్జిపై వీధిలైట్లు వెలగడం లేదని, దీని వల్ల రాత్రి సమయాల్లో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గత వారం రోజుల నుండి వీధిలైట్లు వెలగకపోవడం వలన ఆ రోడ్డుపై ప్రయాణించే నగరవాసులు యాక్సిడెంట్లకు గురవుతున్నారని అన్నారు. అంతేగాక ,తీవ్ర ప్రమాదాలకు కారణమవుతున్నాయని అన్నారు. ప్రమాదాల నివారణకు వెంటనే వీధిలైట్లు రిపేర్లు చేపట్టాలని కోరారు. నగరపాలక సంస్థ స్ట్రీట్ లైటింగ్ విభాగం అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని వన్ టౌన్, టూ టౌన్ జంక్షన్ రోడ్డు, బిఆర్‌టిఎస్ రోడ్డుకు అనుసంధానంగా ఉన్న ఈ ప్రధానమైన రహదారిపై వీధిలైట్లు రోజులు తరబడి రిపేర్లు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే వీధిలైట్లు రిపేర్లు చేపట్టి నగర ప్రజల ప్రాణాలను రక్షించవలసిందిగా వారు పేర్కొన్నారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నూజివీడు రోడ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన వైసిపి కార్యాలయాన్ని ఎంపి కేశినేని నాని నియోజకవర్గ ఇన్చార్జి స్వర్ణాల తిరుపతి రావుతో కలిసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. కేశినేని నాని ఇబ్రహీంపట్నం నుండి భారీ ర్యాలీగా మైలవరం కార్యాలయం వరకు చేరుకొని ప్రారంభించారు.

రోడ్ల బాగు-చేయాలి

సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : 47 వ డివిజన్ తమ్మిన కనకమ్మ (టేనర్ పేట) రోడ్డు దుస్థితి అధ్వానంగా ఉందని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సిపిఐ 46,47 వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పైపులైన్ల కోసం త్రవ్విన తమ్మిన కనకమ్మ రోడ్డు ను బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ పాలక పక్షానికి ప్రజాప్రతినిధుల పనితీరుకు టి ఎం హెచ్ స్కూల్ రోడ్డు నిదర్శనమన్నారు. మంచినీటి పైపులైన్ల కోసం రోడ్డు నిర్మాణ పనులు రూ 30 లక్షల అంచనాలతో ప్రారంభించి నెలలు గడుస్తున్నా.. తవ్విన రోడ్డు పూర్తి చేయకపోవడం కొండ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు.

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఐసిడిఎస్ చిల్ల కళ్ళు ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో 'మిషన్ శక్తి' కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఒ లక్ష్మి భార్గవి ఆదేశాలు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ మహిళలకు మహిళా చట్టాలు, మహిళా సాధికారత, బాల్య వివాహాలు పలు అంశాల్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, సూపర్ వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు, మండల మహిళా సమాఖ్య సభ్యులు, డ్వాక్రా మహిళలు, యానిమేటర్లు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగానికి పెట్టుబడి రాయితీ

- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో పంపిణీ చేసిన కలెక్టర్లు రాజాబాబు, డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు చేస్తున్న కషిలో భాగంగా అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలతో అన్నదాతకు ఆర్థిక భరోసా లభిస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రకతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీని నేరుగా రైతుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. అధికారులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల రైతులతో కలిసి హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ డిల్లీరావు.. లబ్ధిదారులకు పెట్టుబడి రాయితీకి సంబంధించి మెగా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ వర్షాభావం, మిచాంగ్ తుపాను, అకాల వర్షాలు తదితరాలతో నష్టపోయిన 22,451 మంది రైతులకు రూ. 21.72 కోట్ల మేర పెట్టుబడి రాయితీ అందించడం జరుగుతోందని తెలిపారు. వివిధ ప్రకతి వైపరీత్యాలైన కరువు, తుపాన్లు, అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అదే పంట కాలంలో ఆదుకోవాలనే దఢ సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో పెట్టుబడి రాయితీని విడుదల చేయడం జరుగుతోందని కలెక్టర్ డిల్లీరావు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణెమ్మ, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండి శివశక్తి పుణ్యశీల, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్, డీసీఎంఎస్ ఛైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ, రైతులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : జిల్లాలో ప్రకృతి వైపరీత్యాల వలన దెబ్బతిన్న 93,665 మంది రైతులను ఆదుకునేందు కోసం రాష్ట్ర ప్రభుత్వం 101.44 కోట్ల రూపాయల ఇన్పుట్ సబ్సిడీని మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని వారి క్యాంపు కార్యాలయం నుండి అధిక వర్షాల వలన నష్టపోయిన వ్యవసాయ ఉద్యానవన రైతులు 11.60 లక్షల మందికి రు.1295 కోట్ల ఇన్పుట్ సబ్సిడీని బటన్ నొక్కి వారి ఖాతాలో నేరుగా జమ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి మచిలీపట్నం కలెక్టరేట్ విసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం డిసెంబర్ 3 వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు కురిసిన మిచౌంగ్ తుఫాను వర్షం వలన ఖరీఫ్ 2023లో సాగు చేయబడి వివిధ దశలో ఉన్న వరి, మొక్కజొన్న, మినుము, వేరుశనగ, పత్తి పంటలు ముంపునకు గురై నష్టం వాటిల్లిందన్నారు. జిల్లాలో 58,835.56 హెక్టార్లలో వ్యవసాయ పంటలు నష్టపోయిన 92,318 మంది రైతులకు రు.99.90 కోట్లు సబ్సిడీ, 462.42 హెక్టారులలో ఉద్యాన పంటలు నష్టపోయిన 1209 మంది రైతులకు 1.12 కోట్ల రూపాయలను ఇన్పుట్ సబ్సిడీ మొత్తం 93,527 మంది రైతులకు రు.101.02 కోట్లను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా జిల్లాలో గంజాయి నియంత్రణకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టామని ఎస్ఇబి జిల్లా అడిషనల్ ఎస్.పి. (అడ్మిన్) ఇంచార్జ్ డి.ఎస్. ఇ.ఒ., స్పెషల్ ఎన్ ఫోర్సు మెంట్ బ్యూరో వెంకటేశ్వ రరావు తెలిపారు. గన్నవరం స్పెషల్ ఎన్ ఫోర్సుమెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ బి.వరాలరాజు ఆధ్వర్యంలో సిబ్బంది ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్ ప్లాజా వద్ద అశోక్ లేలాండ్ ట్రాలీ లారీలో తరలిస్తున్న 97 కేజీల గంజాయిని పట్టుకొని, నిందితులను అరెస్టు చేశారు. దీనిపై బుధవారం స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూర్ జిల్లా రెడ్ హిల్స్ కి చెందిన తాతపూడి దేవయ్య జోష్వ జ్ఞానరాజ్ అనే వ్యక్తిని పట్టుకుని అతని వద్ద నుండి 97 కేజీల గంజాయి, ప్యాకెట్‌లలో 206.405 కేజీల ఎండు గంజాయిని, 3 సెల్ ఫోన్స్, 2000 నగదు ను సీజ్ చేశామన్నారు. గంజాయిని విశాఖపట్నం జిల్లా లోని ఒక గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసి తమిళనాడులోని రామేశ్వరంకు తరలిస్తున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు.

మితిమీరిన వేగం ప్రమాదకరం : సిఐ

ప్రజాశక్తి-గన్నవరం : మితిమీరిన వేగం ప్రాణానికే ప్రమాదం అని గన్నవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసా పెద్దిరాజు అన్నారు. రహదారి ప్రమాదాల నివారణ కొరకు అవగాహన సదస్సు దావాజీ గూడెం లోని నెట్టూరి టెక్నికల్ ట్రైనింగ్ ఫౌండేషన్ సంస్థలో (ఎన్‌టిటిఎఫ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు మాట్లాడుతూ రహదారి ప్రమాదాలలో ఎక్కువగా యువత ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురి అవుతున్నట్లు చెప్పారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాలు జరిగిన సమయాలలో హెల్మెట్ ప్రాణం కాపాడుతుందని తెలిపారు. హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఎన్‌టిటి ఎఫ్ మేనేజర్ పద్మజా, ఎన్ టి టి ఎఫ్ ప్రిన్సిపాల్ మహీధర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిఒకు సత్కారం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం ఉపాధి హామీ పథకం ఏపీవోగా పని చేసిన కె.వి.ఆర్.సురేష్ పామర్రు బదిలీ అయిన సందర్భంగా స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం వద్ద బుధవారం ఆయనకు కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఏపీవో సురేష్, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ బాలసుబ్రహ్మణ్యం, బిఎఫ్టీ రాంబాబును దుస్సాలువా, పూలమాలల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మండలంలోని ఉపాదిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఏసు పాదం, సునీత, శ్రీరామ్, కవిత, అభిలాష్ పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - గుడివాడ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరవు(నాని) సమక్షంలో టిడిపి నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బుధవారం పట్టణంలోని బిసి సంఘానికి చెందిన దేవరపల్లి కోటి ఆధ్వర్యంలో వైసిపి కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ టిడిపికి బీసీలు ఎప్పుడో దూరమై పోయారన్నారు. అన్ని విభాగాల్లో బిసిలకు 50శాతం పదవులు ఇస్తున్న ఘనత సీఎం జగన్‌దేనన్నారు. పార్టీ కోసం పని చేసే వారిని కాకుండా, 150 కోట్లకు గుడివాడ సీటును చంద్రబాబు ఎన్నారైకు అమ్ముకున్నారన్నారు. అమెరికా ఎన్ఆర్ఐకు గుడివాడ ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో బుధవారం వాసవిక్లబ్ వనిత విదర్భపురిచే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోన్ చైరపర్సన్ డాక్టర్ సుగుణచే కాన్సర్ గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం మహిళలకు వివిధ పోటీలను నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పేద మహిళకు కుట్టుమిషన్, పేద పెళ్ళి కూతురుకి రూ.8వేలు నగదు, నిత్యావసర వస్తువులను తాతా రజనీకుమారి, పరిశే వాణి శ్రీలు పంపిణి చేశారు. ఈ కార్యక్ర మంలో కంతేటి వసుం దర, కొత్త జ్యోతి కుమారి, గోళ్ళ శిరిష, గీత, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఎం.వి.ఓ.పి.నెం:3/2021

జంకె చిన్న రాజమ్మ
అలియాస్ రాజేశ్వరి మరియు ఇతరులు ...పిటీషనర్లు
వర్సెస్
తోట తిరుపతిరావు మరియుఇతరులు..రెస్పాండెంట్స్

టు,
రెస్పాండెంట్ నెం: 1.
తోట తిరుపతిరావు, తండ్రి: వీరయ్య
ఆటో డ్రైవర్, శిఖామణి సెంటర్
రాణిగారి తోట, విజయవాడ,
(పోస్ట్ అండ్ మండలం), కృష్ణా జిల్లా.

పై నెంబరు ఎం.వి.ఓ.పి. నెం:3/2021లో కోర్టు వారు 1వ రెస్పాండెంట్‌కు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసిననూ, అందని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున తేదీ: 03-04-2024న స్వయముగా కానీ, మీ వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 03-04-2024

ఇట్లు
భూపని కాశయ్య
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 991272689.

LOSS OF PASSPORT

I, BODDU RAMAKRISHNA S/o B. NageswaraRao R/o D.No: 12-186, Ramapuram Colony, Penamaluru Mandal, Krishna dt, A.P - 521137, India. I lost my original Pass port No: J 7177881 on 17-02-2024, while going make xerox at Poranki (V) If any body found it, Please inform me on above address (or) Ph: 98488 77777

LOSS OF PASSPORT

I, BODDU SWARNA LATHA, W/o B.Ramakrishna, R/o D.No: 12-186, Ramapuram Colony, Penamaluru Mandal, Krishna dt, A.P - 521137, India. I lost my original Pass port No: V 9476939 on 17-02-2024, while going make xerox at Poranki (V) If any body found it, Please inform me on above address (or) Ph: 98488 77777

NAME CHANGE

I, Buddha Rahul F/o Buddha Thanvik Rayan R/o D.No. 39-8-45,Kotha Madhavarao line, Labbipet, Vijayawada NTR dt. A.P India - 520002. have changed my son name from BUDDHA THANVIK RAYAN to BUDDHA THANVIK RIYAN on vide affidavit dated 04-03-2024 before Notary.

పాస్ పోర్ట్ పోయినది

వీరులపాడు మండలం నరశింహారావుపాలెం గ్రామానికి చెందిన ఇసుకపల్లి రవిబాబు (తండ్రి) వెంకటేశ్వర్లు కు చెందిన పాస్ పోర్ట్ పోయినది. భారత ప్రభుత్వం 2016 సంవత్సరం లో N5626727 గల పాస్ పోర్ట్ జారీచేసింది. ది.24.02.2024 వ తేదీన వీరులపాడు మండలం నరశింహారావుపాలెం గ్రామం నుండి జుజ్జూరు గ్రామానికి పాస్ పోర్ట్ జిరాక్స్ కోసం టివియస్ మోపెడ్ పై వెళ్తున్నాను. మార్గమధ్యంలో టివియస్ మోపెడ్ కవరులో ఉంచిన పాస్ పోర్ట్ జారి పోయినది. కావునా పై పేరుతో గల పాస్ పోర్ట్ దొరికిన వారు 8143522553 నెంబర్ కు సమాచారం అందించగలరు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, VUYYURU
O.S. NO. 131/2022

Between :
Bannaravuri Naga Venkata Ramana W/o Venkata Sundara Rao, age 40 years, Occ: House Wife, R/o Balajiraopet, Tenali .... Plaintiff
And
1. Dhulipudi Rama Bhadra Prasad, S/o Venkatapathi, Aged about 58 years, Occ : Private Employee, Gandhi Statue Street, Eluru Road, Gudivada, Krishna District.
2. Dhulipudi Saranya Priyadarsini, W/o Kodali Sai Krishna, Occ : House Wife, Aged 31 years, Near Sivalayam, 5th Ward, Gudivada. Krishna District ... Defendant

Notice

పై నెంబరు దావాలో ఓ.యస్. నెం. 131/2022 2వ వారికి కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 04-04-2024న వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు అనగా ది. 04-04-2024న ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫున లాయరుగారి ద్వారా గానీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెలిపిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 04-04-2024
తెనాలి **యన్.కిషోర్‌కుమార్,**
తేది: 6-3-2024 **వాది తరఫున న్యాయవాది,**
తెనాలి. సెల్ : 70134 19613.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISON) AT GUDIVADA
O.S.no. 330/2021

Between
Chaparala Ramana Babu .... Plaintiff
And
1. Punukollu Seshagiri Rao S/o Papa Rao, Hindu, aged about 65 years, Business, Resident of Rajendra Nagar 4th Line, D.No. 9/359, 4th Floor, Geethanilayam Apartment, Gudivada. Krishna District, A.P.
2. Punukollu Phani Kumar
3. Punukollu Praveen Kumar.... Defendants

పై నెంబరు దావాలో ఫస్ట్ డిఫెండెంట్‌కి శ్రీ కోర్టువారు ప్రత్యామ్నాయ ఉత్తర్వులు (సబ్‌స్టిట్యూట్ సర్వీస్) ఇచ్చినందున పై నెంబరు దావాలో ఏదైనా ఆక్షేపణలు వున్నయెడల ది. 27-03-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేదా న్యాయవాది గారి ద్వారా హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

Adjournment Date
27-03-2024

Kambhampati Ravi
G.J. William
Advocates, Gudivada
Cell No. 98850 74158

సవరణ

ఈ నెల 3వ తేదీన ప్రచురించబడిన నాగాయలంక మండలం, నంగేగడ్డ గ్రామపంచాయతీ టెండరు ప్రకటనలో ట్యాంకు ఆపరేటర్ పనులు నిర్వహణ బదులుగా, పారిశుధ్య నిర్వహణ పనులు, ఆఫీసు నిర్వహణ పనులు అని తప్పుగా వచ్చినది. అందువల్ల దానిని ట్యాంకు ఆపరేటర్ పనులు నిర్వహణగా గుర్తించగలరు.

పి.మల్లిఖార్జునరావు,
గ్రామపంచాయతీ కార్యదర్శి,
నంగేగడ్డ, నాగాయలంక మండలం.

డాక్యుమెంట్ పోయినది

తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా, హయత్నగర్ మండలం పసమాముల గ్రామంలోని 300 గజాల ఖాళీ స్థలమునకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 4601/1986 పోయినది. కారుమూరి శ్రీనివాసరెడ్డి(లేటు)కి చెందిన స్థలము డాక్యుమెంట్ ఇది. శ్రీనివాసరెడ్డి కుమారుడు అయిన వంశీకృష్ణారెడ్డి సొంత పనుల నిమిత్తం 1/3/24న గన్నవరం వచ్చి ఉన్నాను. ఆరోజున స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంటు జిరాక్స్ తీయడానికి బైక్ లో పెట్టుకుని వెళుతుండగా మార్గం మధ్యలో జారిపోయినది. అది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సమాచారం ఇచ్చి ఇవ్వగలరు. సదరు డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల దానిపై ఎటువంటి లావాదేవీలు జరిపిననూ చెల్లవని తెలియజేయడమైనది.

ఇట్లు
వంశీకృష్ణా రెడ్డి,
సెల్: 9908915520,

IN THE COURT OF THE VIII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
I.A.No.1062/2018 in
O.S.No.372/2018

Between:
Shaik Abdul Khadar Jilani
... Petitioner / Plaintiff
AND
Palle Rajesh Kumar, S/o. Jayapaul, R/o. 76-1-84B, Bhavanipuram, Vijayawada
... Respondent / Defendant

పై నెంబరు దావాలోని రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీరు మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ నోటీసు ద్వారా తెలియ పరచడమైనది. ది.12-03-2024 న ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలెనును. లేనియెడల పిటీషన్/ దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///
వాయిదా తేది. 12-03-2024

బి. అశోక్ కుమార్, న్యాయవాది
అజిత్‌సింగ్ నగర్, విజయవాడ
సెల్: 94407 11998

మహారాజశ్రీ గౌరవనీయులైన జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, కడప

CC No. 82/2023

Ponathala Ramala Lakshumma and 2 Others.
...Complainant
Vs
The Government of AP, Y.S.R.Bima Scheme, Respresented by its Director, 4th Floor, PNB terminus, Vijayawada, Phone No.08631245678.
...Opposite Party No.2

NOTICE TO OPPOSITE PARTY NO.2

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, ఫిర్యాదుదారులు దాఖలు చేసిన ఫిర్యాదు మీ హాజరు కొరకు 15.03.2024వ తేదీన ఉదయం గం.10.30 ని.లకు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, కడప నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

By order of the Hon'ble District Consumer Disputes Redressal Commission, Kadapa.

కె.విజయ్‌క్రిష్ణ, B.A., LL.B.
పిర్యాదుదారుల తరపు న్యాయవాది,
సెల్: **9959887870.**

కెవిపిఎస్ ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు వినతిపత్రం అందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజ్, నగర నాయకులు సిహెచ్.శ్రీనివాస్

బిసి డిక్లరేషన్‌కు మద్దతు : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బిసి డిక్లరేషన్‌కు ప్రజల మద్దతు పూర్తిగా ఉంటుందని టిడిపి నాయకులు ఎం.ఎస్. బేగ్ అన్నారు. 50 ఏళ్లకే పెన్షన్, బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం, సబ్‌ప్లాన్‌కు ఐదేళ్లలో లక్షన్నర కోట్లు, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్, ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రోత్సాహంగా పునరుద్ధరణ, చట్టబద్ధంగా కులగణన, శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని, 10 లక్షలతో చంద్రన్న బీమా పునరుద్ధరణ, పెళ్ళికానుక రూ.లక్ష పెంపు, విద్య పథకాల పునరుద్ధరణ, బీసీలకు ప్రత్యేక భవనములు కమిటీ హాల్ నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తామని డిక్లరేషన్ చేయడం ఎంత ఆనందంగా ఉందని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బూర కనకారావు, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ, ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్, పశ్చిమ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎస్.బేగ్

తిరుపతమ్మ ఆలయంలో వేలంపాటలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద వివిధ రకాల లైసెన్స్ హక్కులు పొందుటకు బుధవారం అధికారులు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు ఆదేశాలు మేరకు నిర్వహించిన ఈ టెండర్ కమ్ బహిరంగ వేలం పాటల్లో ఆలయంలో కొబ్బరి కాయలు విక్రయించే హక్కును గ్రామానికి చెందిన సుబ్బారావు 56,15000/ రూపాయలకు, పాదరక్షలు, చిన్న తీర్థం లైసెన్స్ హక్కును గ్రామానికి చెందిన కె.శ్యాముల్ రూ.4,89 లక్షలకు, పూలు, పూల దండలు విక్రయించే హక్కును గ్రామానికి చెందిన అప్పాజీ రూ.2.18లక్షలు, మిఠాయిలు, బొంగు బియ్యం వగైరాలు అమ్ముకొనే హక్కును గ్రామానికి చెందిన సోమయ్య 1.25లక్షలకు, హెచ్చు పాటదారులుగా దక్కించుకున్నారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 50లో ఆలయానికి చెందిన 12.39 ఎకరాల మాగాణి భూమిని మాదినేని. వెంకటేశ్వరావు 96,000/ కౌలుకు సాగు చేసుకునేందుకు, సోబ్బాయి గూడెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 646 ఆలయానికి చెందిన 10.88 ఎకరాల మాగాణి భూమిని సాగు చేసుకునేందుకు సోబ్బాయిగూడెం గ్రామానికి చెందిన రైతు కూచి సతీష్ 92,000/ రూపాయలకు కౌలు దారులుగా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎయివో ఉమా పతి, ఛైర్మన్ శ్రీనివాసరావు ధర్మకర్తలు పాల్గొన్నారు.

కౌన్సిల్లో పలు అంశాలు ఆమోదం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపల్ బడ్జెట్ సమావేశం మొక్కుబడిగా బుధవారం నిర్వహించారు. నందిగామ మున్సిపల్ కమిషనర్ కె.హేమమాలిని ఆధ్వర్యంలో నందిగామ మున్సిపల్ నూతన ఇన్‌ఛార్జ్ ఛైర్‌పర్సన్ ఓర్సు లక్ష్మీ అధ్యక్షతన కౌన్సిల్ బడ్జెట్ సమావేశం జరిగింది. 2023-24 బడ్జెట్ సవరణలు, 2024-25 బడ్జెట్ అంచనాలు ఆమోదానికి సమావేశం నిర్వహించారు. పలు అభివృద్ధి పనులకు నిధులు విడుదలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. డ్రెయినేజీ, రహదారులు నిర్మాణాలు నిధులు మంజూరుకు కౌన్సిల్ ఆమోదించారు. 166 అభివృద్ధి పనులకు ఆమోదించారు. వేసవిలో మంచి నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దూర ప్రాంతాలకు మంచి నీరు సకాలంలో అందేలా ట్యాంకర్ల ద్వారా మంచి నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్‌లు అధికారులను నిలదీశారు. మంచి నీరు నిరంతరం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ పాకాలపాటి కిరణ్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

విద్యా, వసతి దీవెన బకాయిలు చెల్లించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన విద్యా, వసతి దీవెన పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థి సంఘ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు తిరువూరులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 4 విడతలుగా చెల్లించాల్సిన విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు ఇవ్వకుండా బటన్ నొక్కి చేతులు దులుపుకుంటున్నారని ప్రసన్న ఆరోపించారు. దీనివల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు రూం రెంట్లు, కాలేజీ ఫీజ్‌లు చెల్లించలేక చదువు మధ్యలోనే వదిలేసే పరిస్థితి దాపురించిందని ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు రావలసిన సొమ్ము వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి మోహన్ కృష్ణ, బి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో మేధో సంపత్తిని, నైపుణ్యతలు వెలికితీసే ప్రక్రియలో భాగంగా ఎంట్రప్రెన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఈఎండిపి) - 2024 విజయవాడలోని మురళి కన్వేషన్ సెంటర్‌లో బుధవారం నిర్వహించారు. ఈ ఈఎండిపి ప్రదర్శనలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 52 బందాల వారు రూపొందించిన సామాజిక వినూత్న ఆవిష్కరణల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎపిఎస్‌సిఇఆర్‌టి, డిపార్టుమెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, సమగ్ర శిక్ష, ఇఎండిపి, కన్సార్టియం సహకారంతో ఉద్యమ్ లెర్నింగ్ ఫౌండేషన్, అప్లాటూన్ ఇంటర్నేషనల్ రీప్ టెనిఫిట్‌తో కలిసి అమెజాన్ మద్దతుతో కాదు ఆంధ్రప్రదేశ్ ఎంట్రప్రెన్యూరియల్ మైండ్సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఈఎండిపి) 2024 నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌డి,టి కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్, ఉద్యమ్ శిక డైరక్టర్ శ్యామ్ సూర్యనారయణ్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలోని ఆధునిక వినూత్న సాంకేతిక ఆవిష్కరణల ప్రతిభను ప్రశంసించారు. 2021 లో ఎంట్రప్రెన్యూరియల్ మైండ్సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఈఎండిపి) ఆవిష్కరణ నుండి గత మూడు సంవత్సరాలుగా అద్భుతమైన విజయాలను సాధిస్తూ వస్తుందన్నారు. సమస్యలను గుర్తించటకు, విమర్శనాత్మక ఆలోచన చేయుటకు, వాస్తవిక పరిస్థితులకు అనుగుణమైన పరిష్కరాలు) సూచించటకు విద్యార్థులను ప్రోత్సహించటం ఈ కార్యక్రమాల లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమాలు విద్యార్థులను నేటి వ్యవస్థకు అవసరమైన నైపుణ్యతలతో సిద్ధం చేయటంలో గణనీయమైన ప్రభావం చూపించాయన్నారు. ఎంట్రప్రెన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఈఎండిపి) రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నారు.

నేడు ఆంధ్రా లయోలా కళాశాల ప్లాటినమ్ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ప్లాటినమ్ జూబిలీ వేడుకలు ఈనెల 7వ తేదీ సాయంత్రం 4 గంటలకు కళాశాల ఆవరణలో జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ రెవరెంట్ ఫాదర్ జి.ఎ.పి.కిషోర్ తెలిపారు. రింగురోడ్డు వద్ద గల కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు పాల్గొంటారని, అతిథులుగా జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, కళాశాల తెలుగు వ్యవస్థాపక అధ్యాపకులు మెట్టా వెంకటేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల 9 డిసెంబరు 1953న ప్రారంభించారని, మొదటి విద్యా సంవత్సరం 1954 జులై 22న ప్రారంభమైందన్నారు. 29 యుజి ప్రోగ్రామ్‌లు, 2 పిజి ప్రోగ్రామ్, 5 ఇంటర్మీడియట్ గ్రూప్‌లను అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళలకు పోటీలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం బుధవారం ఐద్వా పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎం హెచ్. భవన్ ఐద్వా కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్ష, కార్యదర్శులు కె.శేషుమణి, గాదె ఆదిలక్ష్మి , ఇన్నర్‌వీల్ క్లబ్ విజయవాడ అధ్యక్షులు సరోజ జిల్లా ఎడిటర్ కె.రాధిక, టి.జానకి, నందిని, పద్మావతి పి.ఎస్.కిరణ్మయి, ఐద్వా నాయకులు వి.లక్ష్మి, కె.ఉష జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.శ్రీదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎలా ఏర్పడింది వివరించారు. 2 వేలమంది బలిదానం స్ఫూర్తిగా తీసుకుని మహిళ అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని ఇంకా అనేక కొత్త కొత్త సమస్యలు మహిళలకు వస్తున్నాయని వాటన్నిటినీ ఎదుర్కొనే సామర్థ్యాన్ని మహిళలు పెంచుకోవాలని సూచించారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, మరాల ఆయనే ముఖ్యమంత్రి అవుతారని భావించిన పలువురు వైఎస్ఆర్సిపిలోకి చేరేందుకు వలసలుగా వెల్లువెత్తుతున్నారని యువనాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని అనుమంచుపల్లి గ్రామంలో టిడిపికి చెందిన 15 మంది ఆ పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. చేరిన వారికి నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

టిడిపిలో చేరిక

అధికార వైఎస్ఆర్ పార్టీని వీడి 20 కుటుంబాలు శ్రీరాం తాతయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వత్సవాయి మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన అధికార వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు మామిడి శివ, చిక్కు గోపి, చిక్కు మురళి, చిక్కు పెద్దరాయుడు, గుడితేల అరవింద్, బుధవారం రాజగోపాల్ నివాసంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తాతయ్య కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇంజం రామారావు, కొత్త వైకుంఠ రావు, షేక్ మజీద్, ధర్మయ్య, పాశం సత్యనారాయణ, వంగూరి కోటేశ్వరరావు,గడ్డిపర్తి రాంబాబు, గొడితెల ఆంజనేయులు, సంగేపు స్వామి, షేక్ జానీ, గుడి తెల శ్రీను (రామకోటి) తదితరులు పాల్గొన్నారు.

బొమ్మసానికే సీటివ్వాలని ర్యాలీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం నియోజకవర్గంలో బొమ్మసాని అభిమానులు కొండపల్లి, జక్కంపూడి కాలనీల్లో ర్యాలీ తలపెట్టారు.కొండపల్లి స్టేషన్ సెంటర్, ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి కాలనీ ఎన్టీఆర్ విగ్రహం వరకూ, జక్కంపూడిలోని జెఎన్ఎన్‌యు ఆర్ఎం కాలనీలో ప్రజా పాదయాత్ర పేరిట బొమ్మసాని సుబ్బారావు అభిమానుల ర్యాలీ నిర్వహించారు. బొమ్మసానికే టిడిపి టికెట్ కేటాయించాలంటూ నినాదాలు చేశారు. కొండపల్లి బి కాలనీ ఎన్టీఆర్ సెంటర్‌లో భారీగా పాల్గొన్న బొమ్మసాని అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

వైసిపి ర్యాలీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం నుండి ఎంపి కేశినేని నాని - వైసిపి సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు ఆధ్వర్యంలో మైలవరం వరకు బైకులు, ఆటోలు, కార్లతో అట్టహాసంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంపీ కేసినేని నాని - వైసిపి సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు అభివాదం చేస్తూ సాగారు.

కూడలి తిరునాళ్ళ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ,వీరులపాడు : మహా శివ రాత్రి పురస్కరించుకొని నందిగామ మండలం కూడలి సంగమేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వీరులపాడు మండలం పల్లెం పల్లి వైపు నుండి వచ్చే భక్తుల వాహనాలకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించారు. తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి దర్శనానికి వచ్చే క్రమంలో పోలీస్ బందోబస్తు పాటు భక్తులు వాహనాలను నిలుపుదల చేసుకునే సౌకర్యాన్ని ఉచితంగా కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎర్రుపాలెం మండలం, ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, కంచికచర్ల, ఇబ్రహీం పట్నం, విజయవాడ పరిసర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఉచిత పార్కింగ్ వద్ద వాహనాలను నిలుపుదల చేసుకొని స్వామివారినీ దర్శించుకోవాలన్నారు. అనుమానిత వ్యక్తులు తిరుణాళ్ల లో సంచరిస్తున్నట్లు ఉంటే వెంటనే నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర రావు, వీరులపాడు ఎస్ఐ మహాలక్ష్మణుడుల ఫోన్ నెంబర్: 8332983807, 9440796458 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

43వ డివిజన్‌లో పోతిన పర్యటన

ప్రజాశక్తి, వన్ టౌన్ : ఇంటింటికి రాబోయే మన జనసేన టిడిపి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 43వ డివిజన్‌లో జనసేన పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోతిన మహేష్ పర్యటించారు. డివిజన్ అధ్యక్షులు జెల్లి రమేష్, డివిజన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏకలవ్య నగర్‌లో పలు ప్రాంతాల్లో పర్యటించారు.

మాట్లాడుతున్న తోట కరుణ

మార్కెటింగ్ సెస్ రూ.4.35 కోట్లు వసూలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఈ ఏడాదికి మార్కెటింగ్ సెస్ 6 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటికీ 4.35 కోట్లు వసూలు చేశామని ఏఎంసీ చైర్మన్ తోట కరుణ తెలిపారు. బుధవారం గన్నవరం ఏఎంసీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ అధికారుల సహకారంతో లక్ష్యాలకు అనుగుణంగా సిబ్బంది పనిచేస్తున్నారని చెప్పారు. మార్కెట్ యార్డ్ సేవలను రైతులకు మరింత చేరువ చేయడానికి కొత్త విధానాలను రూపకల్పన చేస్తున్నట్లు వివరించారు. గన్నవరం ఉంగుటూరు బాపులపాడు విజయవాడ రూరల్ మండలాల్లో రైతు బజార్ల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు మార్కెట్ యార్డ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏడి నిత్యానందన్, స్పెషల్ గ్రేడ్ వన్ కార్యదర్శి కిషోర్, గ్రేడ్ 3 కార్యదర్శి జ్యోతి, వైయస్ఆర్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య పాల్గొన్నారు.

శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-పెడన : ఈనెల 8వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా స్థానిక శ్రీ గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామి(శివాలయం) ఆలయంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ ఈవో తిక్కిశెట్టి వీర వెంకట మోహన్‌రావు అన్నారు. బుధవారం ఆయన శివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ, రూరల్, కాకుండా దూర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి రానున్నట్లు ఆయన చెప్పారు. వీరికి తాగునీరు, ప్రసాదము అలాగే భక్తులు దర్శనార్థ నిమిత్తం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. గురువారం నుంచి మహా దీపోత్సవం, జాగరణ, భజనలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు.

పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి-పెదపారుపూడి : పదో తరగతి పరీక్షలు ఎటువంటి అవంతరాల్లేకుండా చూడాలని ఎంపీపీ గొగం సురేష్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గొగం సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పదో తరగతి విద్యా ర్థులు వెంట్ర ప్రగడ పాఠశాలలో 41 మంది, దోసపాడు 45 మంది, వానపాముల 23 మంది, పెదపా రుపూడి 43 మంది, ఎలమర్రు 57 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఈ సర్వసభ్య సమా వేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొని సమస్యలను తెలిపారు. ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజని, సర్పంచులు ప్రత్తిపాటి అశ్వర్ధన్‌రావు, నాగదేశి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు .

గ్రంథాలయమా ...డంపింగ్ యార్డా ..?

గ్రంథాలయం ముందు దర్శనమిస్తున్న చెత్తా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా కేంద్రమైన మచిలీపట్నం నగరాన్ని సుందరం నగరంగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పి రాజబాబు ఓవైపు కషి చేస్తుంటే ఇక్కడ నగరపాలక సంస్థ అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది.జ్ఞాన భాండాగారంగా పేరు కలిగిన జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆవరణ చెత్త చేదరంతో డంపింగ్ యార్డ్ ల మారింది.నిత్యం వందలాదిమంది విద్యార్థులు, పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఈ గ్రంథాలయంలో పుస్తక పఠనం కోసం వస్తూ ఉంటారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రంథాలయం పనిచేస్తూ ఉంటుంది అయితే గ్రంథాలయం ఎదురుగా ఉన్న అపరిశుభ్రత వాతావరణం చూసి ఇక్కడికి వచ్చే విద్యార్థులు, అభ్యర్థులు గ్రంథాలయం ఎదురుగా ఉన్న అపరి శు భ్రవాతావరణం చూసి అసహనం వ్యక్తం చేస్తున్నారు.చెత్త వేయడానికి ఈ ప్రాంతాన్ని ఎంచుకున్న మున్సిపల్ అధికారులను ఎలా ఎంచుకున్నారో అర్థం కావడం లేదు.ఎన్నో ఏళ్ళు గా విద్యార్థులకు జ్ఞానాన్ని అందిస్తున్న గ్రంథాలయం నేడు చెత్త కుప్పలకు నిలయంగా మారి దర్శనమిస్తూ ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి-గన్నవరం : మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి షేక్ ఇమామ్ ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ లో బుధవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభలో అన్నారు. ప్రతి మహిళ కుమార్తెగా, సోదరిగా, భార్యగా తల్లిగా ఇలా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ సమాజంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటున్నారు. ఇంటికి దీపం ఇల్లాలు కనుక ఇల్లాలు చదువుకుంటే ఖచ్చితంగా ఆ కుటుంబంలోని పిల్లలందరూ కూడా బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకుంటారన్నారు. ఇందిరా గాంధీ, మదర్ థెరిస్సా, కల్పన చావ్లా, సావిత్రిబాయి పూలే, కిరణ్ బేడీ ఇలా అనేకమంది మహిళలు వివిధ రంగాలలో ముందుండి మిగతా మహిళలందరికీ కూడా మార్గదర్శకంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బి లక్ష్మీ, జి అరుణ లత, షేక్ షాకిర, షేక్ ఆసియా లను సన్మానించారు. ఈ

మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జాకీర సుల్తానా సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ నానారావు, సిఆర్పి దుర్గాదేవి, షేక్ హసీనా, అశోక్ రాణి, జయశ్రీ, విజయలక్ష్మి, సునీత, నళిని, రామభద్ర రాజు, రామరాజు పాల్గొన్నారు

ఘనంగా జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో అఖిలభారత ఫార్మశీ అధ్యాపకుల సంఘం, ఆంధ్రప్రదేశ్ శాఖ, వారి ఆధ్వర్యంలో "ఫార్మా అన్వేషణ్" జాతీయ ఫార్మశీ విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 6 వ తేదీన ఫార్మశీ విద్యా పితామహుడు ప్రొఫెసర్ మహదేవ్ లాల్ షరాఫ్ జయంతిని జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం జాతీయ విద్యా విధానం 2020 పథకాన్ని అమలులోకి తీసుకువచ్చి ఫార్మసీ విద్యా విధానాల్లో అవసరమైన మార్పులు తీసుకురావాలని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యఅతిథి గుంటూరు ప్రియదర్శిని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ బాబురావు మాట్లాడుతూ గతంలో ఫార్మసీ విద్యాభ్యాసనకు కళాశాలలో స్థానం దొరకటం చాలా కష్టంగా ఉండేదని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి చాలా మెరుగుపడిందని అన్నారు. విద్యార్థులకు క్యాన్సర్ చికిత్సలో ప్రకృతి ఔషధాలు ముఖ్య పాత్ర అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సదస్సు కో-ఆర్డినేటర్ వి వినోద్ ఎల్ వినోద్ కుమార్, అధ్యాపకులు డా. ఎస్.కె అమీనాబీ, డా. టి. ప్రశాంతి పాల్గొన్నారు.

కరాటేలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈనెల మూడవ తేదీన చిలకలూరిపేట వాసవి గ్రౌండ్ షాపింగ్ మాల్ వేదికగా జరిగిన జవహర్లాల్ నెహ్రూ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2024 లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థిని పి.కీర్తి మొదటి స్థానం సాధించినట్లు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎం రాజశేఖర్ తెలిపారు. ఈ పోటీలలో సుమారు వెయ్యి మంది వివిధ రాష్ట్రాల నుండి పాల్గొనగా వ్యక్తిగత కటా విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ లో ప్రథమ స్థానం సాధించిన పి.కీర్తిని, తనకి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ వి శ్రీనివాసరావు, భవదీపులను చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సత్యనారాయణ వల్లూరుపల్లి, కో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రామకృష్ణ వల్లూరుపల్లి, ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎస్.ఎస్.ఎస్.వి రామాంజనేయులు అభినందించారు.

అనర్హుల గుర్తింపుపై జడ్‌పి చైర్మన్ ఆగ్రహం

ప్రజాశక్తి- పెడన : అనర్హులను అర్హులుగా గుర్తించిన మండల అధికారులపై జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలా జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజులపాటి వాణి ఆధ్వర్యంలో కుట్టు, అల్లికలపై శిక్షణ పొందిన 35 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అయితే గతంలో పంపిణీ జరిగిన వారికి మళ్లీ ఈ మిషన్లు అర్హులైన అబ్ధిదారులుగా జాబితా తయారు చేశారని కొందరు మహిళలు ఈ విషయాన్ని ఆమె దృష్టి తీసుకొచ్చారు. దీనిపై విచారించిన హారిక ఒకసారి అర్హులుగా గుర్తించి వారికి ఇచ్చేసిన తర్వాత రెండోసారి మళ్లీ ఎలా పంపిణీ చేస్తారని మండల అధికారులను ప్రశ్నించారు. దీంతో అధికారులు చేసేదిలేక జాబితాను మరో మారు తయారు చేస్తామని వివరణ ఇచ్చారు. దీంతో చేసేదిలేక హారిక వైకాపా నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి రాము అక్కడి నుండి వెను తిరిగారు. అక్కడికి వచ్చిన లబ్ధిదారులు దూర ప్రాంతాల నుంచి వచ్చామని నిరసిస్తూ నిరాశ తో వెనుతిరిగారు. ఇదిలా ఉండగా బంటుమిల్లి మండలం లో కూడా మరో 35 మందికి ఈ కుట్టు మిషన్ పంపిణీ జరగాల్సి ఉండగా దీనిని కూడా వాయిదా వేస్తున్నట్లు ఆమె చెప్పారు.

నివాసాల మధ్య పెట్రోల్ బంకు ఏర్పాటు చేయొద్దని వినతి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామ ప్రభుత్వ హాస్పిటల్ సమీపంలో పెట్రోల్‌బంకు ఏర్పాటును నిరసిస్తూ గ్రామస్తులు తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని బుధవారం అందించారు. నివాస గృహల మధ్య పెట్రోల్ బంకులకు అనుమతులు ఇచ్చారని, 2021 సంవత్సరంలో కూడా ఒకసారి ఇదేవిధంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయబోతే వద్దని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా నిలిపివేశారని గుర్తు చేశారు. ఉన్నతాధికారులు స్పందించి నివాస గృహల మధ్య పెట్రోల్ బంకులకు అనుమతులు ఇవ్వకుండా గ్రామం బయట ఏర్పాటు చేసుకునేటట్లు చూడాలని గ్రామస్తులు కోరారు.

ఉంగుటూరులో కెడిసిసిబి బ్రాంచ్ ప్రారంభం

బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న తాతినేని పద్మావతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : వాణిజ్య బ్యాంకులకు ధీటుగా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ దినదినాభివృద్ధి చెందుతోందని కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్ పర్సన్ తాతినేని పద్మావతి అన్నారు. బుధవారం ఉంగుటూరులో 1.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 425 సహకార సంఘాలతో 11 వేలకోట్ల టర్నోవర్ తో దేశంలోనే 5 వ స్థానంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు కొనసాగుతుందని అన్నారు. ఇది రైతుల సహకారంతోనే సాధ్యమయిందని, అందుకే రైతుల అవసరాల కోసం కేడీసీసీబీ నిధులతో, రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో, అన్ని ప్రాంతాల్లో గిడ్డంగుల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ నిర్మాణాలు పూర్తయిన అనంతరం రైతులు పండించిన పంటకు అత్యధిక ధర అందేంతవరకు గిడ్డంగుల లో నిలువ చేసుకునే దానికి అవకాశం ఉంటుందని అన్నారు. కేడీసీసీబీ ద్వారా ఇప్పటికే రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు అందించడంతోపాటు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ క్రాప్ నమోదు లాంటి డిజిటల్ విధానాన్ని కూడా కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసిబి డైరెక్టర్లు కొమ్మినేని రవిశంకర్, గుడివేశ పెద్ద వెంకయ్య, గుమ్మడపు రవీంద్ర రాణా ,మోటుపల్లి రత్నాకర్ రావు, పడమట సుజాత, వైసీపీ మండల అధ్యక్షులు వింత శంకర్ రెడ్డి (నాగిరెడ్డి), ఆముదాలపల్లి, కొయ్యగోరుపాడు, ఉంగుటూరు, ఎలుకపాడు , వెల్లిపాడు పిఏసిఎస్ ల అధ్యక్షులు గుత్తా పూర్ణచంద్రరావు, తోట శ్రీనివాసరావు ,పి లక్ష్మణరావు, పోలిమెట్ల శ్రీధర్ బాబు, చిల్లపల్లి శివనాగేశ్వరరావు, ఉంగుటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కే వరప్రసాద్, కే డి సి సి బి సీఈవో శ్యామ్ మనోహర్, రైతులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

నీటితో వ్యాపారం సిగ్గుచేటు

బిగింపుకు అధికార వైసిపి పూనుకుందని, సిపిఎం అండతో ఆయా ప్రాంతాల ప్రజలు ప్రజా పోరాటం నిర్వహించడంతో నీటి మీటర్లను పశువుతోట ప్రాంతంలో తొలగించక తప్పలేదన్నారు. ఆ మీటర్లను స్వాధీనం చేసుకోకుండా ఇళ్లలోనే ఉంచారని, ఎన్నికల అనంతరం మీటర్లు పెట్టాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలు ఇటువంటి కుయుక్తులను తిప్పికొట్టాలని అన్నారు. గతంలో విజయవాడ నగరపాలక సంస్థలో టిడిపి హయాంలో నీటి ఛార్జీలు విపరీతంగా పెంచారన్నారు. ప్రతి సంవత్సరం ఏడు శాతం పెంచే విధంగా తీర్మానాలు చేశారన్నారు. ఇప్పుడు వైసిపి ప్రభుత్వం బిజెపి ఆదేశాలతో నీటి మీటర్లు బిగిస్తోందన్నారు. విజయవాడ నగరంలో మొదటి దశలో లక్షపై పైగా మీటర్లు బిగించడానికి టెండర్లు పిలిచారన్నారు. ప్రజా ఆందోళనతో తాత్కాలికంగా మీటర్ల ఏర్పాటు ఆపినా భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉందన్నారు. అభివృద్ధిలో విఫలమైన వైసిపి, టిడిపిలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పి, ప్రజల తరుపున పోరాడుతున్న సిపిఎంను, కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, నాయకులు కోటా కళ్యాణ్, కృష్ణమూర్తి, సుప్రజ, కాజ సరోజ, వై సుబ్బారావు, బి.లక్ష్మణరావు, కె గురుమూర్తి, కె వెంకటేశ్వరరెడ్డి, రామారావు, నాగరాజు, మోతి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం మహిళలు ఉద్యమించాలి

అసమానతలు ఎదుర్కొంటున్నారన్నారు. బాలికలు, మహిళలపై బహు రూపాల్లో హింస పెరుగుతుందని చెప్పారు. చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ 1996 నుండి పెండింగ్‌లో ఉందన్నారు. 2023లో కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో బిల్లు ఆమోదించినా అమలుకు 2024లో అవకాశాలు లేవన్నారు. 2024 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 1/3 రిజర్వేషన్ మహిళలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న జనశిక్షణా సంస్థాన్ చైర్మన్ విద్యాఖన్నా, ఫ్యాషన్ డిజైనర్ సమానా, ఫోరం ఫర్ ఆర్టిస్టు మేడా రజనిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ ప్రెసిడెంట్ హరిత చౌదరి, దివాస్ వై.స్వరూప, పి.విజయ, ఇన్నర్‌వీల్ సెక్రటరీ సరస్వతి, దివాస్ సెక్రటరీ శిల్ప, సహాప్తి ప్రెసిడెంట్ భారతీదేవి, రోటరీక్లబ్ ఆఫ్ మిడ్‌టౌన్ అధ్యక్షుడు సాధు విఆర్‌ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంబివికె సాంస్కృతిక దళం ఎక్కడమ్మ నువ్వు లేనిది పాటకు నృత్యం చేశారు. షార్ట్ ఫిలిమ్స్ ప్రదర్శించారు.

అటు సొబగులు... ఇటు మొండిగోడలు

నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పచ్చదనాన్ని, ఆహ్లాదాన్ని పంచే క్రోటాన్స్ మొక్కలు, గడ్డి నాటుతున్నారు. కలెక్టరేట్ ఆధునీకరణ పనులకు రూ.12 కోట్లకుపైగా వెచ్చిస్తున్నారు. దీంతోపాటు ఫిబ్రవరిలో డిఆర్‌డిఎ శిక్షణ, సమావేశానికి అవసరమైన భవనాన్ని రూ.3 కోట్లకుపైగా వెచ్చించి నిర్మిస్తున్నారు.

సిసిఎస్, ఆర్‌డిఒ కార్యాలయ భవనాలు ఐదేళ్లుగా పునాదుల్లోనే...

ఈ ప్రాంగణంలో ఐదేళ్ల క్రితం మచిలీపట్నం ఆర్‌డిఒ కార్యాలయం, జిల్లా కమాండ్ కంట్రోల్ కార్యాలయ భవనాల నిర్మాణం చేపట్టారు. కోట్లాది రూపాయలతో చేపట్టిన కమాండ్ కంట్రోల్ కార్యాలయ భవన నిర్మాణ పనులు 75 శాతం పూర్తయ్యాయి. అవి ముందుకు సాగడంలేదు. దీంతోపాటు రూ.2.25 కోట్లతో చేపట్టిన బందరు ఆర్‌డిఒ కార్యాలయానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అది పునాదుల దశలోనే నిలిచిపోయింది. ఈ రెండు కార్యాలయ భవనాలు మొండిగోడలతో దర్శనమిస్తున్నాయి.

త్వరలోనే కమాండ్ కంట్రోల్ నిర్మాణ పనులు!

హైదరాబాద్‌కు చెందిన మాట్రిక్స్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణాల్లో కమాండ్ కంట్రోల్ కార్యాలయాల నిర్మాణం చేపట్టింది. అయితే ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కార్యాలయ నిర్మాణాలను ఐదేళ్ల క్రితం నిలిపివేసింది. తాజాగా ఈ కార్యాలయ నిర్మాణాలను అత్యవసరంగా చేపట్టాలని ప్రభుత్వం కాంట్రాక్టు సంస్థకు సూచించింది. దీంతో మాట్రిక్స్ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని కార్యాలయ పనులను మంగళవారం పరిశీలించింది. మరో 15 రోజుల్లో దీని పనులు ప్రారంభించడానికి రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం.

శిథిలావస్థలో పలు శాఖల జిల్లా కార్యాలయాలు

కలెక్టరేట్ ప్రాంగణంలోని పలు శాఖల జిల్లా కార్యాలయాలు చాలా వరకు శిథిలావస్థకు చేరాయి. సాంఘిక సంక్షేమశాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, జిల్లా గిరిజన సంక్షేమశాఖ, జిల్లా సర్వే, భూ రికార్డుల శాఖ భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఆ భవనాల స్లాబులు పెచ్చులూడి పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదకరంగా మారిన జిల్లా ఉపాధి అధికారి కార్యాలయ భవనాన్ని ఇటీవల కూల్చివేశారు.

అద్దె భవనాల్లోనే కార్యాలయాలు

కీలక శాఖల జిల్లా కార్యాలయాలు కొన్ని అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. అటవీశాఖ, భూగర్భ జల వనరులు, మైనింగ్, జిల్లా రవాణాశాఖ, హార్టీకల్చర్, సెరీకల్చర్, కార్మికశాఖ కార్యాలయం, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, డిఎం సివిల్ సప్లయ్, జిల్లా గృహ నిర్మాణ సంస్థ, జిల్లా ఆడిట్ కార్యాలయం, సమాచార, పౌర సంబంధాల శాఖ, మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ కార్యాలయం తదితర శాఖలకు సొంత భవనాలు లేవు. ఇవన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి.

18 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

28 కేంద్రాల్లో నిర్వహణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (ఆంధ్రపద్రేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ) 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్షలు ఈ నెలలోనే జరగనున్నాయి. ఆ మేరకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 18 నుంచి పదో తరగతితో పాటు ఇంటర్ పరీక్షలు మొదలు కానున్నాయి. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 1785 మంది మంది విద్యార్థులు పదో తరగతి, మరో 3410 మంది విద్యార్థులు ఇంటర్ ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు మూడు గంటల పాటు ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 30 నుంచి ఏప్రిల్ 3 వరకు ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు. పదో తరగతి పరీక్షల కోసం 10 సెంటర్లు, ఇంటర్ పరీక్షల కోసం 18 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఏడు రోజుల పాటు, ఇంటర్ విద్యార్థులకు ఆరు రోజుల పాటు పరీక్షలు నిర్వహించనున్నారు. 18న తొలి రోజైన సోమవారం పదో తరగతి వాళ్లకు తెలుగు, ఉర్దూ కన్నడ, ఒరియా, తమిళం, ఇంటర్ విద్యార్థులకు హిందీ, తెలుగు, ఉర్దూ పేపర్లు ఉంటాయి. 19వ తేదీన 10వ తరగతికి హిందీ, ఇంటర్‌కు జీవ శాస్త్రం, వాణిజ్య/వ్యాపార శాస్త్రం పరీక్షలు ఉంటాయి. 20న పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్ పరీక్ష ఉంటుంది. 22న పదో తరగతికి గణితం, భారతీయ సంస్కృతి-వారసత్వం, ఇంటర్‌కు గణితం, చరిత్ర, వ్యాపార గణక శాస్త్రం పేపర్లు ఉంటాయి. 23న 10వ తరగతి విద్యార్థులకు శాస్త్ర-సాంకేతిక విజ్ఞానం, గృహ విజ్ఞాన శాస్త్రం, ఇంటర్ వాళ్లకు భౌతిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం/పౌర శాస్త్రం, మనో విజ్ఞాన శాస్త్రం పరీక్షలు ఉంటాయి. 26న పదో తరగతికి సాంఘిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, ఇంటర్ విద్యార్థులకు రసాయన శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, సమాజిక శాస్త్రం పరీక్షలు ఉంటాయి. 27న బిజినెస్ స్టడీస్, మనో విజ్ఞాన శాస్త్రం పరీక్షలు నిర్వహిస్తారు. హాల్ టికెట్ల పంపిణీ కార్యక్రమం కూడా దాదాపు పూర్తి అయినట్లు అధికారులు చెబుతున్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం: దంత రోగాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ దంత వైద్యులు సంపత్ కుమార్ రాజు అన్నారు. బుధవారం డెంటిస్ట్ డే సందర్భంగా గన్నవరం పంచాయతీ కార్యాలయంలో కార్మికులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంపును డాక్టర్ సంపత్ కుమార్ రాజు, డాక్టర్ శ్రావ్య చందన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖరరావు, విక్టర్‌బాబు, సురేంద్ర, మూర్తి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIKH ABDUL RAHIM MUZAHID (Old Name), S/o. Shaikh Kareemullah Basha, Resident of D.No.39-3-19/5-1, Maseed Street, Near Kapu Kalyanamandapam, Labbipet, Vijayawada-520010. My Name has been changed to **SHAIK ABDUL RAHEEM MUJAHID (New Name),** S/o. Shaik Karimullah Basha, Here after my name is known as **SHAIK ABDUL RAHEEM MUJAHID,** S/o. Shaik Karimullah Basha.

In the Court of the Hon'ble IV Addl. Junior Civil Judge cum Judicial I Class Magistrate for Excise

E.P. No. 6/2022 in O.S. No. 278/2020

Between:

Sri. Kilaparthi Srinivasa Rao ...D.Hr

AND

Sri. Chikkavarapu Brahmam ...J.Dr

పై నెంబరు దావాలో J.Dr. అయిన

Sri. Chikkavarapu Brahmam, S/o. Veera Swamy, Clerk-cum-Cashier, State Bank of India, Srinagar Colony Branch, Gannavaram, R/o. D.no. 11-109, Islampeta, Gannavaram, Krishna Dist.,

అను మీకు చాలాసార్లు పై గ్రంథం నందు డిక్రీ బాకీ తీర్మానం నిమిత్తం మీ యొక్క పదవీ విరమణ బెనిఫిట్స్‌ను అటాచ్‌మెంట్ చేయుటకు అనేకసార్లు సమనులు కోర్టు నుండి అమలు నిమిత్తం పంపినప్పటికిని అమలు కాలేదు. కావున సదరు కేసు **ది. 04-04-2024 నాటికి వాయిదా అయివున్నది.** సదరు వాయిదా రోజు మీరు **ఉదయం గం॥ 10.00 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై కోర్టు వారు మీ పరోక్షమందు సదరు కేసు తీర్మానించెదరు. కావున మీకు తెలియపర్చడమైనది.

(ది. 22-02-2024వ తేదీ నాటి శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.వి.పి.మాధవరావు
అడ్వకేట్ & నోటరీ
అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్
స్థలం: ఏలూరు — ఏలూరు కోర్టు సెంటర్
తేది: 27-02-2024 — సెల్: 9440111033

ప్రకటన

నా క్లయింటు విజయవాడ అర్బన్, సున్నపు బటీల సెంటర్, మొగ్రాజపురం, డోర్ నెం. 32-13-53/129, కాపురస్తులు (లేటు) దువ్వూరి పరమానందం కుమారుడు ఆమోసు (సెల్ నెం.6300489944) గారి సంజాయిషి పొంది యావన్మందికి తెలియ జేయునది ఏమనగా.

ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తిని కృష్ణాజిల్లా, ముస్తాబాద్ వాస్తవ్యులు కంచెర్ల సుబ్బారావు కుమారుడు కంచెర్ల మనోహర్ ఎలియాస్ మరియన్న ఆధార్ నెం. 9686 2359 0789, వారి యెద్దనుండి కొనుగోలు చేసుకొనుటకు మరియు రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు నా క్లయింటు సిద్ధముగా యాన్నారు. సదరు స్థిరాస్తిని కంచెర్ల మనోహర్ ఎలియాస్ మరియన్నగారు తన మేనత్త లేటు పొనుగుమాటి అనుసూర్యగారు వ్రాయించియిచ్చిన వీలునామా ద్వారా సంక్రమించుకుని నేటికి పూర్తి హక్కు భుక్తముతో అనుభవించుచున్నాడు.

కావున ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైయిములు, కోర్టు కేసులు, ఎటాచ్మెంట్లు, తాకట్టులు, అన్యాక్రాంతములు, మనోవర్తి హామీలు, భాగలబ్ధి తగాయిదాలు వగైరా వున్నయెడల యీ తేదీ నుండి (15) రోజులలోపు ఈ దిగువ చిరునామాకు లిఖిత పూర్వకంగా రిజిష్టరు పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియజేయగలరు. తదుపరి వచ్చు ఎటువంటి క్లయిమ్లు, అభ్యంతరములు వగైరాలు నా క్లయింటును గాని ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని గాని ఏవిధముగా బైండ్ చేయజాలవు.

షెడ్యూలు: కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, సబ్ రిజిస్ట్రారువారి యిలాకా, ముస్తాబాద్ గ్రామపంచాయితి 13 వార్డులో ఉన్న రీ సర్వే నెం. 424/1, అసెస్మెంట్ నెం. 1393, ఇంటి నెం. 10-134 దాఖలా, మొత్తము య. 0.06 సెంట్లు నుండి 3 సెంట్ల నివేశన స్థలము కొనుగోలు చేయున్నదున దానికి హద్దులు:
తూర్పు: రోడ్డు,
దక్షిణం: కళ్ళం శేషయ్యగారి ఆస్థి,
పడమర: బోరుగడ్డ సామ్యేలుగారి ఆస్థి,
ఉత్తరం: కంచెర్ల మనోహర్ ఎలియాస్ మరియన్న స్థిరాస్థి 16

మానికొండ ఐజక్
గుడేటి రాజేంద్రప్రసాద్,
న్యాయవాదులు,
విజయవాడ, **గిరిపురం, విజయవాడ-10.**
ది.05-03-2024. **సెల్: 9491750828**

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
IA No. 955/2023 in 0S No. 47/2005

Between:
Josula Siva Koti Subrahmanayam(Died)
Josula Vijaya Durga .... petitioner/plaitif
And
Bethapudi Koteswara Roa(Died)
Bethapudi Sarabhaiah and others
....Respondents/defendants

NOTICE

To
R6. Vatri Vijaya w/o Narasimha Rao Age about 52yrs, Housewife
R7. Chodavarapu Krishna Kumari w/o Diwakar Age about 56 yrs Housewife Both residents of D.No. 24-18-9 Durgapuram Vijayawada-520008

పై నెంబరు పిటీషన్‌లో 6వ మరియు 7వ రెస్పాండెంట్స్ నోటీసు నిమిత్తం సబ్‌స్టిట్యూషన్ సర్వీస్ ద్వారా 19-03-2024 వాయిదా వేసియున్నారు. పై తేదీన 6వ మరియు 7వ రెస్పాండెంట్స్ వాయిదా తేది : 19-3-2024 ఉదయం 10-30 గం.లకు సదరు పైన పేర్కొనబడిన కోర్టు యందు హాజరు కాని యెడల పరోక్షంగా తీర్మానించబడును.

(By the order of the Hon'ble court)
G. Ravindra Prasad
Advocate 57-9-8, Flat No 128 New postal (P&T)colony Main Road, Patamata Vijayawada-08
వాయిదాతేది: 19-3-2024
సమయం : ఉదయం 10-30 గం.లకు

ప్రకటన
మహారాజశ్రీ మైలవరం జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 17/2020

బిట్వీన్ :
మక్కె మధుబాబు ....వాది
మరియు
1. పరసా కిరణ్
2. పరసా గోపి ...ప్రతివాదులు

టు :
ప్రతివాది నెం.1 :
పరసా కిరణ్ తండ్రి శోభనాచలం, వయస్సు 43 సం॥లు, హిందూ, ఆర్/ఓ. ముందడుగు, రంగాపురం పోస్టు, రెడ్డిగూడెం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

పై దావా నెంబర్ ఓ.యస్. నెం. 17/2020లో ప్రతివాది నెం. 1కి నోటీసు నిమిత్తం శ్రీ మైలవరం జూనియర్ సివిల్‌జడ్జి కోర్టువారు ది. 22-03-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారిఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపనలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 22-3-2024
ఇట్లు
రాము.పి.
న్యాయవాది,
వై.ఎస్.ఆర్. కాంప్లెక్స్, మైలవరం.
సెల్ : 7095883546

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 11/2024
ఇన్ ఓ.యస్. నెం. 169/2015

బిట్వీన్ :
కారుపర్తి శ్రీనివాస్ .... పిటీషనర్ / వాది
మరియు
జల్లూరి వన వెంకట నాగేశ్వరరావు (డైడ్)
అండ్ అదర్స్ .... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
5వ రెస్పాండెంట్/ ప్రతివాది :
పుప్పాల ప్రసాద్ తండ్రి : పట్టాభిరామయ్య, కాకర్లమూడి గ్రామం, పెడన మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు ఐ.ఎ. నెం. 11/2024 ఇన్ ఓ.యస్. నెం. 169/2015 లో 5వ రెస్పాండెంట్ / ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 21-03-2024నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 21-03-2024
మచిలీపట్నం.
ది.05-03-2024 — **మేకా రాంప్రసాద్**
పిటీషనర్/వాది తరపున న్యాయవాది.

సచివాలయ భవనాలు ప్రారంభం

పమిడిముక్కలలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అనిల్‌కుమార్

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం సచివాలయ వ్యవస్థ ప్రవేశ పెట్టిందని పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. బుధవారం పమిడిముక్కల సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పమిడిముక్కల గ్రామాభివద్ధి కట్టుబడి ఉన్నామని అన్నారు. రూ.34 లక్షలతో సచివాలయం నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ఏనుగ వెంకటరమణకుమారి, మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేదసుప్రజ, మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, పాతూరు చంద్రపాల్, మారబాక మహేష్, పెనువచ్చ రమేష్‌తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి పెదపారుపూడి : రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమాన్ని ప్రతి ఒక్క కుటుంబానికి అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలెఅనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చినపారుపూడి గ్రామంలో నూతన సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, సర్పంచి నగుళ్ళ శ్రీనివాసరావు, నాగరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని, సాధారణ ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా రెవిన్యూ అధికారి కె. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో కష్ణాజిల్లాకు సంబంధించి సెక్టోరల్ అధికారులకు ఎన్నికల ప్రవర్తనా నియామవళిపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి డిఆర్ఓ కె. చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రధానంగా ఎనిమిది అంశాలతో ముడిపడి ఉంటుందని వాటిల్లో.. పార్టీలు, నేతలు, అభ్యర్థులు చేసే ప్రసంగాలు, సభలు-సమావేశాలు, ఊరేగింపులు-ర్యాలీలు, పోలింగ్ రోజున ఆంక్షలు, పోలింగ్ బూతుల్లో ఆంక్షలు, పర్యవేక్షకుల నియామకం, అధికారంలో ఉన్న పార్టీకి నిబంధనలు, ఎన్నికల మేనిఫెస్టోలపై నిఘా ఉంటాయిన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) ప్రకారం, ఈ క్రింది ఎనిమిది అంశాలపై ఎన్నికల మేనిఫెస్టోలపై నిఘా ఉంటుందన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో నోడల్ అధికారి హాజీ బేగ్, జిల్లా ఇన్ఫోర్మాటిక్ ఆఫీసర్ బి హెచ్ జె ఎస్ ఫణికష్ణ, పలువురు సెక్టోరల్ అధికారులు, ఎంపిడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో 'ప్రజాదీవెన'

ప్రజాశక్తి పెదన : మండల పరిధిలోని చెన్నూరులో జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక, వైకాపా నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాములు ప్రజాదీవెన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నెప్పల్లిలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కంకిపాడు : మండలంలోని నెప్పల్లి గ్రామంలో టిడిపి ఆద్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొలుసు గోవిందరావు, ఈడుపుగంటి కిరణ్, కోలవెన్ను శివ రామ్, కోలవెన్ను ఉషా రాణి, ఈడుపుగంటి నాని, తుమ్మలపల్లి హరికష్ణ, గోగినేని వెంకట రమణ, జయ ప్రకాష్ పాల్గొన్నారు

బిసి డిక్లరేషన్‌పై టిడిపి నాయకుల హర్షం

ప్రజాశక్తి - గుడివాడ : బిసిలకు సముచిత స్థానం కల్పించే ఏకైక పార్టీ టిడిపినే అని నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావులు అన్నారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి ప్రజావేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెనిగండ్ల, రావిలు మాట్లాడుతూ జయహెూ బీసీ సభ అనుకున్న దానికంటేనే ప్రజల స్పందన ఎక్కువ ఉందన్నారు. రాష్ట్రంలోని బిసిలందరూ టిడిపికి మద్దతుగా నిలబడ్డారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బిసి డెక్లరేషన్‌లో లక్ష 50వేల కోట్ల బిసి సబ్‌ప్లాన్ చారిత్రాత్మకమన్నారు. ఈ సమావేశంలో బిసి సెల్ నాయకులు యార్లగడ్డ సుధారాణి, వసంతవాడ దుర్గారావు, మజ్జాడి నాగరాజు, దానేటి సన్యాసిరావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** బీసీలు అంటే వెనుకబడిన వర్గాలు కాదు అని సమాజానికి వెన్నెముక వంటి వారు అని గుర్తించి సామాజిక ఆర్థిక రంగాలతో పాటు వారికి రాజకీయంగా కూడా అత్యుత్తమ ప్రాధాన్యత కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి బీసీ నేతలు తెలిపారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరారవు

మంగళవారం టిడిపి జనసేన పార్టీల ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ ఇచ్చినందుకు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. బీసీల కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిసి చర్చించి బీసీ డిక్లరేషన్ రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు లుక్కా పిచ్చయ్య, షేక్ బాబావాలి కొక్కిలిగడ్డ నాగరాజు, చెన్ను గాంధీ, సిద్ధ బత్తిన హరిబాబు, మైలా హరిబాబు, ఉప్పల ఏసు, కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

ఎయిడ్స్‌పట్ల అవగాహన ఉండాలి : డాక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్ ప్రమాదకరం కాదని మందులు వాడితే తగ్గిపోతుందని కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాలాజీ అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని మంటాడ గ్రామంలో ఎయిడ్స్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వచ్చిన వారిని చులకనగా మాట్లాడవద్దు అని, వారి పట్ల ప్రేమను చూపించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. హెచ్ఐవి ఉన్నవారిని కించపరిచినట్లు మాట్లాడితే 1097 కి ఫోన్ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీరంకిలాకు హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, రాజేష్, ఎల్ ఎల్ హెచ్ వి ప్రణన్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ హెల్త్ యూనిట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడివాడరూరల్: గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో 50 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న మండల పబ్లిక్ హెల్త్ యూనిట్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొడాలి నాని బుధవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల పరిధిలోని ఏఎన్ఎం, మరియు వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే కొడాలి నాని మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు సమూలంగా మార్చి పేదవాడికి కూడా కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు వీలుగా నాడు-నేడు పథకం కింద ఆసుపత్రుల ఆధునికీకరణ పనులు పెద్దఎత్తున చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్,గుడివాడ మండల ఎంపీపీ గద్దె పుష్ప రాణి, జెడ్పిటిసి గొళ్ల రామకష్ణ , ఎంపీటీసీ గొర్రె వరలక్ష్మి, సర్పంచ్ కురగంటి పద్మ పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ కేలండర్ పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు : పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో బుదవారం శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను పెడన నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కష్ణ ప్రసాద్ ఇంటింటికి వెళ్లి వివరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి , జనసేన మండల పార్టీ అధ్యక్షులు దాసరి ఉమా సాయిరాం, కట్ట మునేశ్వరరావు, గోపి నాగబాబు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్‌కు అరుదైన గౌరవం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కి అరుదైన గౌరవం దక్కింది. యునైటెడ్ సంయుక్త రాష్ట్రాలలో ఒకటైన న్యూ జెర్సీ రాష్ట్ర సేనేట్ జనరల్ అసెంబ్లీ గౌరవ పరస్పరమైన అభివాదం చేస్తూ తీర్మానించినట్లు బుద్ధ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ఆ ప్రభుత్వం అందజేసిన ప్రశంసా పత్రంలోని వివరాలను తెలిపారు. బుద్ధ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ భారతదేశంలోనే మాత్రమే కాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి చేస్తున్న సేవలకుగాను గౌరవ పరస్పరమైన అభివాదం చేస్తూ తీర్మానించడం జరిగిందన్నారు. తీర్మాన ప్రతిని న్యూజెర్సీ మాజీ డిప్యూటీ స్పీకర్ చివుకుల ఉపేంద్ర విశ్వయోగి విశ్వం సమక్షంలో గుంటూరు విశ్వనగర్‌లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ పత్రంలో గాంధీ సిద్ధాంతాల పట్ల సంపూర్ణ విశ్వాసంతో మండల బుద్ధ ప్రసాద్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు వారి భాష సంస్కృతుల పరిరక్షణకు తెలుగు భాషాభివద్ధికి నిరంతరం కషి చేస్తున్నారని ఉపేంద్ర విశ్వయోగి అన్నారు. ఈ గౌరవం తెలుగు భాషా ఉద్యమకారులకు అవనిగడ్డ ప్రజలకు దక్కినట్లు భావిస్తున్నానని బుద్ధ ప్రసాద్ అన్నారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు పట్టణ పరిధి గురజాడ డొంక ప్రాంతంలో క్రైస్తవ సమాధుల స్థలంలో ఆక్ర మణలు తొలగించి పట్టణ క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం క్రైస్తవులు నగరపంచాయతీ కార్యాలయం వద్ద కొద్దిసేపు ధర్నాచేసి కమిషనరు వినతి పత్రం అందజేసి అనంతరం ప్రధాన సెంటర్వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు పరిమిదీపక్ మాట్లాడుతూ గురజాడ డొంక సమా ధుల స్థలంలోకి వెళ్లేదారిలో రెండు పాకలు వేసి ఆక్రమించుకోవడంతో చనిపోయిన వా రిని సమాధి చేసేందుకు వీలులేకుండా పోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఆక్రమణ లు తొలగించి దారి చూపించాలని కోరుతూ ఎంతోకాలంగా విన్న వించుకుంటున్నా ప ట్టించుకున్నవారు లేరని, అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని కోరుతూ ఇటీవల మంత్రి జోగిర రమేష్‌ను కలసి మొరపెట్టుకున్నా ఫలితం లేదని అ్నఅ్నరు. పాస్టర్లు పుల్లయ్య, జాన్ డేవిడ్, జోషి, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

పెన్షన్‌దారుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం ఎస్ ఎన్ గొల్లపాలెం గ్రామానికి చెందిన బొర్రా వెంకటదాసు, యార్లగడ్డ మహాలక్ష్మిలు సామాజిక పెన్షన్ పొందుతూ గత నెలలో అనారోగ్య కారణంగా ఒకరు, ప్రమాదవశాత్తు మరొకరు మృతిచెందారు. స్థానిక శాసన సభ్యులు పేర్ని నాని సూచనలు మేరకు యువ నాయకులు కిట్టు ఆధ్వర్యంలో పెన్షన్ దారులు అందరూ తలో 100 వేసుకుని ఒక్కొక్క కుటుంబానికి 30,200 చొప్పున మొత్తం 60,400లను వారి కుటుంబ సభ్యులకు బుదవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్టా మోహన్ నాంచారయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ గణేశన వెంకటేశ్వరరావు, గహ సారదులు బొర్రా సీతారామయ్య, లుక్కా వెంకట దాసు, కొప్పుల రాటాలయ్య, అంకం నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంఆర్‌ఎఆర్ పిజి స్టడీస్ ప్రిన్సిపాల్‌గా లావణ్యలత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ డా. ఎంఆర్‌ఎఆర్ కాలేజీ ఆఫ్ పిజీ స్టడీస్ (నూజివీడు) ప్రిన్సిపాల్‌గా డా. నవీన లావణ్య లత నియమితులయ్యారు. ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ఆదేశాలమేరకు రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణం అమలు లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ బయోసైన్సెస్ అండ్ బయోటెక్నాలజీ విభాగంలో సహ ఆచార్యులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డా. నవీన లావణ్య లత బుధవారం డా. ఎం ఆర్ ఎ ఆర్ కాలేజ్ అఫ్ పీజీ స్టడీస్ ప్రిన్సిపాల్ గా భాద్యతలు స్వీకరించారు. ఆమెను రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఫైనాన్స్ ఆఫీసర్ రతన్, అధ్యాపక, అద్యాపకేతర సిబ్బంది అభినందించారు.

మండపం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద సిజిఎఫ్ 90 లక్షల నిధులతో కాలక్షేప మండప నిర్మాణానికి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని శంఖుస్థాపన చేసి, శిలాఫలకాన్ని బుధవారం ఆవిష్కరించారు. తొలుత ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో దేవస్థానం చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి , ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములను, చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాలేటి చంటి, పిన్నేరు ప్రభాకర్ రావు, దేవస్థానం పాలక మండలి సభ్యులు పి వెంకటస్వామి, కొమ్మన బోయిన రవిశంకర్, డోకాల భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశ్వభారతి డిగ్రీ విద్యార్థుల విజయభేరీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ ఫైనల్ ఇయర్ ఫలితాలలో యూనివర్సిటీ స్థాయిలోనే అన్ని గ్రూప్‌లలో జెఆర్‌సి -విశ్వభారతి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు విజయభేరీ మోగించారు. జగ్గయ్యపేట పట్టణ స్థాయిలో బిఎస్‌సి, బికాం అన్ని గ్రూప్‌లలో టౌన్ ఫస్ట్, అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారు. బీఎస్సీ కంప్యూటర్స్ గ్రూప్‌లో వత్సవాయి మండలం సింగవరం గ్రామానికి చెందిన సుంకర మనీషా 744/800 మార్కులు. బీఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో జగ్గయ్యపేట మండలం బూదవాడకు చెందిన పటాపంచల.సౌజన్య 747/800 మార్కులు. బిఎస్సీ బయాలజీ విభాగంలో విజయవాడకు చెందిన తురాల తనూజా లక్ష్మి 846/900 మార్కులు. బీకాం కంప్యూటర్స్ విభాగంలో జగ్గయ్యపేటకు చెందిన మాంజలిన్ అనిత ఏంజిల్ 518/600 మార్కులు. టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్య ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ వెంకట రాజీవ్, ప్రిన్సిపల్, వైస్-ప్రిన్సిపాల్ కె ఎన్ రమేష్, జల్లా తిరుపతిరావు, అబ్బులు, నారాయణ రావు మరియు అధ్యాపకులు అభినందించారు.

అవగాహన కల్పిస్తున్న సుబ్బారావు

పరిశ్రమల స్థాపనతో దేశాభివృద్ధి

ప్రజాశక్తి, వన్‌టౌన్ : సొంత వ్యాపార, పరి శ్రమల ఏర్పాటు తో వ్యక్తి గతంగానే కాకుండా దేశాభివద్ధి సైతం సాధ్యమవుతుందని ఎస్‌బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏవీఆర్ సుబ్బారావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఆధునిక కాలంలో వ్యాపార సంస్థల స్థాపన, అభివద్ధి' అంశంపై సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవీఆర్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఉపాధి అవకాశాల కోసం కాకుండా వాటిని సష్టించే దిశగా తమ ఆలోచనలకు శ్రీకారం చుట్టాలన్నారు. నేడు సమాజంలో అనేక అవకాశాలు ఎదురు చూస్తున్నాయన్నారు. విద్యార్థులు వాటిని అందిపుచ్చుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వ్యాపార, పరిశ్రమల స్థాపనక అవసరమైన అవగాహనను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్ ఇన్ అగ్రికల్చరల్‌పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమెన్ ఇన్ అగ్రికల్చరల్ సదస్సుకు మంచి స్పందన లభిం చిందని సంస్థ ప్రతినిధి ఎం.ఎస్ కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. వ్యవసాయ రంగంలో విభిన్న అంశాలను ఒకచోట చేర్చడం, భారతదేశ వ్యవసాయ రంగంలో మహిళల కీలక పాత్రను గుర్తించడానికి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. మహిళా కార్మికులలో 60 శాతం మంది వ్యవసాయ రంగంలో ఉపాధి పొందుతున్నారన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న మహిళల శాతం గ్రామీణ భారతదేశంలో 84 శాతం వరకు ఉందన్నారు. అగ్రి బిజినెస్‌లో కూడా ఇటీవల కాలంలో మహిళలకు ఎక్కువ మంది వస్తున్నారని అందుకే అగ్రికల్చరల్‌పై తాము సదస్సు నిర్వహించినట్లు తెలిపారు.

సిపిఎంకు ఆటో కార్మికుల మద్దతు

కృష్ణ హోటల్ సెంటర్‌లో ప్రచారం

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన సందర్భంలో ఆటో కార్మికులకు అండగా నిలిచిన సి.పి.ఎం అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బుధవారం సింగ్‌నగర్ కృష్ణహోటల్ సెంటర్లోని మాకినేని బసవ పున్నయ్య భవన్లో జరిగిన ఆటో కార్మికుల నాయకుల సమావేశంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్మిక వర్గ ప్రజా ప్రతినిధిగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబురావును గెలిపించాలని ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైసిపి బిజెపితో జత కడుతున్న టిడిపి జనసేన పార్టీలను ఓడించి మన దేశ రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకువచ్చి బడా పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికులకు పోరాడే హక్కు లేకుండా చేస్తుందని దీన్ని వ్యతిరేకించాల్సిన వైసిపి, టిడిపి, జనసేనలు బిజెపికి తొత్తులుగా వంత పాడుతున్నాయని తెలిపారు. ఆటో మోటార్ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసేలా బిజెపి విధానాలు ఉన్నాయని భవిష్యత్తులో బిజెపిని అధికారంలోకి దించకపోతే ఆటోమోటార్ కార్మికుల జీవనోపాధి ప్రశ్నార్థకమే అని అన్నారు. విజయవాడ నగరంలో పోలీసులు వేధింపులు కారణంగా అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇటువంటి సమస్యల పరిష్కారానికి ఆటో కార్మికులకు అండగా నిలిచే సెంట్రల్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబూరావును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆటో కార్మికులను కోరారు అనంతరం విజయవాడను మారుద్దాం-మార్పు కోసం సిపిఎం కరపత్రం విడుదల చేశారు. ఈ సమావేశంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు కోశాధికారి ఎ.నాగబ్రహ్మం, నగర నాయకులు డి.రాజారత్నం (చిన్ని) ఎవి.రెడ్డి వై.దుర్గారావు డి.కాళేశ్వరరావు కెయోహాన్ రాజు (బన్ను) కెశ్రీనివాసరావు ఎస్‌కె.నాగూర్ కె.లక్ష్మి నారాయణ, డి.సుబ్రహ్మణ్యం యు.నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిపిఎం మార్పుకోసం ప్రచారానికి మద్దతు తెలుపుతున్న ఆటో కార్మికులు

జిఓ 110పై అసత్య ప్రచారం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కనీస వేతనంపై జీవో నెంబర్ 110ని పోరాడి సాధించిన తమ నాయి బ్రాహ్మణ జేఏసి పై ఇతర సంఘాల నాయకులు అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర దేవాలయాల నాయి బ్రాహ్మణ జేఏసీ అధ్యక్షులు రామదాసు విమర్శించారు.తప్పడు అరోపణలు చేస్తే ఉరుకునేది లేదని హెచ్చరించారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవాలయాల నాయి బ్రాహ్మణ జేఏసీ అధ్యక్షులు రామదాసు మాట్లాడారు. నాయి బ్రాహ్మణ జేఏసీ విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ జేఏసీ వసూళ్లకు పాల్పడుతుందంటూ కొంతమంది పసలపూడి తాతారావు, సత్యనారాయణ పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కనీస వేతనంపై జీవో నెంబర్ 110ని పోరాడి తమ జేఏసీ సాధించుకుందని అక్కసుతో ఇతర సంఘాల నాయకులు జెఏసి విచ్ఛిన్నం చేయడానికి ఈ తరహా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలని కోరుతూ గతంలో ఉద్యమం చేశామన్నారు. తమ ఉద్యమం ఫలితంగా జీవో నెంబర్ 110ని ప్రభుత్వం జారీ చేసిందన్నారు. నాయీ బ్రాహ్మణుల సమస్యలపై తమ జెఎసి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. విలేకరుల సమావేశం లో ఏపీ ఆలయాల కేశఖండన నాయీబ్రాహ్మణ జేఏసీ ఉపాధ్యక్షులు ఆర్.వి.రమణ కోశాధికారి, ఏజీఎల్ నారాయణ, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి పి.చెన్నకేశవ, కన్వీనర్ సురేష్, రంగా స్వామి, రమణ మూర్తి పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆలయాధికారులు

ఇంద్రకీలాద్రిపై శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీశోభకత్ నామ సంవత్సర మహాశివరాత్రి మహోత్సవాలు-2024 బుధవారం నుండి. 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. అందులో భాగంగా బుధవారం మహా శివరాత్రి ఉత్సవ కార్యక్రమాలు ఉదయం ప్రారంభమయ్యాయి. కార్యనిర్వాహనాధికారి కెఎస్ రామరావు, ఆలయ సహాయ కార్యనిర్వాహ ణాధికారులు, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు, అర్చక సిబ్బంది, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు నిరసన దీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : మొండిగోడల గుణదల వంతెన ఇంకెన్నాళ్లు అంటూ... గత 15 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన గుణదల వంతెనకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ 7న గురువారం మూడు వంతెనల సెంటర్ శివాలయం దగ్గర నిరసన దీక్ష నిర్వహిస్తున్నట్లు సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ తెలిపింది. ఉదయం 8 గంటలకు ప్రారంభ మయ్యే నిరసన దీక్షను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు ప్రారం భిం చనున్నారు. విజయవాడను మారుద్దాం నినాదంతో జరుగుతున్న ఈ దీక్షల్లో పార్టీ శ్రేణు లు, స్థానికలు పాల్గొని విజయ వంతం చేయాలని పార్టీ సెంట్రల్ సిటీ కమిటీ కోరింది.

మహిళలతోనే సమాజాభివృద్ధి

మోడ్రన్ అకాడమీ అధ్యాపకులు మూలి ఝాన్సీ

ప్రజాశక్తి, వన్ టౌన్ : విజయవాడ : సమాజంలో సహనంతో అలుపెరగని పోరాటం చేస్తున్న మహిళలతోనే సమాజాభివద్ధి సాధ్యమని మోడ్రన్ అకాడమీ అధ్యాపకులు మూలి ఝాన్సీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు) విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం', "మనువాద రాజకీయాలను ప్రతిఘటిద్దాం", మహిళా హక్కులను పరిరక్షించుకుందాం అనే అంశాలపై బుధవారం పాతబస్తీ గణపతి రావు రోడ్డు లోని ఏ.ఎస్. గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఝాన్సీ పాల్గొన్నారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శు భాకాంక్షలు తెలిపి ఆమె మాట్లాడుతూ సమాజంలో లేదా కుటుంబంలో మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే శక్తి రావటమే మహిళా సాధికారత అన్నారు. మరోవైపు 78 శాతం బాల్యవివాహాలున్నాయని, రాబోయే 10 సంవత్సరాలలో పె రిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. సర్వేలు వెల్లడిస్తున్నాయన్నారు. 36 దేశాల్లో మహిళలకు నేటికీ పని హక్కు లేదని, ఇంటికే పరిమితంగా ఉన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. దుర్గా భవాని మాట్లాడారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడారు.

అనుమతుల్లేని ఆస్పత్రులపై చర్యలు: డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఓ బాధితుడి ఫిర్యాదు మేరకు స్పందించి శ్రీ లక్ష్మి చెవి, ముక్కు, గొంతు, కంటి వైద్యశాలపై ఆకస్మిక తనిఖీలు చేసి వారి తప్పిదాలపై షోకాజ్ నోటీస్‌లు జారీ చేస్తామని డిఎంహెచ్ఒ సుహాసిని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ ఒక వ్యక్తి ఫోన్ చేసి శ్రీలక్ష్మి కంటి వైద్యశాల యాజమాన్యం డాక్టర్లు లేకుండా ఎలాంటి అవగాహన లేని వ్యక్తితో కంటి చికిత్స చేయించి తనకు కళ్ళజోడును అంటకట్టేలా చేశారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డాక్టర్ ముసుగులో తప్పు చేసిన వ్యక్తిని చివాట్లు పెట్టి హాస్పిటల్‌కు వచ్చే వారిపై దురుసుగా ప్రవర్తించేలా ఇంకెప్పుడు కనపడకూడదని ఒకవేళ కనపడితే హాస్పిటల్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని మరికొన్ని హాస్పిటల్‌లలో ఆకస్మిక తనిఖీలు చేసి రెండు హాస్పిటల్లకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నడుపుతున్నారని గుర్తించి ఆ ఆస్పత్రులను మూసివేయాలని నోటీసులిచ్చామని తెలిపారు. హాస్పిటల్ల వారు సరైన పద్ధతిలో ఆన్ లైన్ ద్వారా అనుమతులు తీసుకొని హాస్పిటల్‌ను నడపాలని అనుమతులు లేకుండా నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్ఒ హెచ్చరించారు. క్షణాల్లో ప్రజల సమస్యలపై స్పందించి హాస్పిటల్ వారిపై చర్యలు తీసుకున్న డిఎంహెచ్ఒకు జగ్గయ్యపేట ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

పనులు పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ: కృష్ణానదీ తీరాన ఆహ్లాద కరమైన వాతావరణంలో ప్రకతి అందాలతో రిటైనింగ్ వాల్ వెంబడి అత్యంత సుందరంగా నిర్మాణం అవుతున్న రిటైనింగ్ వాల్ పార్క్. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కనకదుర్గ వారధి దగ్గర నుండినిర్మాణం అవుతున్న రిటైనింగ్ వాల్ పార్క్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రివర్ ఫ్రెంట్ పార్క్, ప్రజలను ఎంతగానో ఆకర్షించాలని, కాలుష్యరహితమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.